# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 12 జనవరి 2024 16 పేజీలు


## స్వాతంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న పాత్ర కీలకం



2లో...

## రెండో విడుత గొర్రెల పంపిణీకై ఎదురుచూపులు

- రెండవ విడుత గొర్రెల పంపిణీ పై లబ్దిదారుల ఆందోళన
- ఒక యూనిట్ విలువ రూ.1.75 లక్షలు
- లబ్దిదారులు చెల్లించింది రూ. 43,750
- జిల్లాలో గొర్రెల యూనిట్ల ఎంపిక 3,612
- జిల్లాలో యూనిట్లు సద్వినియోగం చేసుకున్న వారు 1,580
- ప్రభుత్వం 369 యూనిట్లను లబ్దిదారులకు అందజేత
- ప్రభుత్వం ఇంకా అందజేయాల్సిన యూనిట్లు 1,211
- బ్యాంక్‌లో లబ్దిదారుల వాటదనం ఐదు కోట్ల 29 లక్షలు
- ఏడాది పాటు నిరీక్షిస్తున్న లబ్దిదారులు
- డబ్బులైన, గొర్రెల యునిట్లయిన అందజేయాలని వేడుకోలు

2లో..



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గొర్రెల పంపిణీ పథకం రెండవ విడుతలో లబ్దిదారులు ఎంపికై డబ్బులు చెల్లించి సంవత్సరం గడిచినా ఇప్పటికీ గొర్రెల యూనిట్లను పంపిణీ చేయకపోవడంతో లబ్దిదారులు వెయ్యికళ్లతో ఎదురుచూస్తూ నిరీక్షిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమ యాదవుల అభివృద్ధి కోసం గొర్రెల పంపిణీ పథకం ప్రవేశ పెట్టింది. ఈ పథకంలో ఒక యునిట్‌కు 1 లక్ష 75 రూపాయలు కాగా, ఎంపికైన లబ్దిదారులు 25 శాతం అనగా రూ. 43,750 లు చెల్లించాల్సి ఉంటుంది.

## కాళేశ్వరంపై విచారణ జరిపించాలి

- రాష్ట్ర ప్రభుత్వం కోరితే సీబీఐ విచారణకు కేంద్రం సిద్ధం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్
- ఏబీవీపీ నిర్వహించిన 3కే రన్‌లో పాల్గొన్న బండి



2లో...

కరీంనగర్, ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టు విచారణపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ విధానాన్ని అవలంబిస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లక్ష కోట్ల అవినీతికి బీఆర్ఎస్ ప్రభుత్వం పాల్పడిందని నాడు చెప్పిన కాంగ్రెస్ నేతలు నేడు అందుకు భిన్నంగా మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంపైనే జ్యుడీషియల్ విచారణ కోరడం సరికాదన్నారు. బీఆర్ఎస్ నేతల అవినీతిని కాపాడేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోరితే మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించేందుకు తాము సిద్ధమన్నారు.

### సంక్రాంతి పండగకు ఊరెళ్తున్నారా..

## పోలీసు వారి సూచనలు పాటించండి



2లో...

### రామగుండం సిపి రెమా రాజేశ్వరీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకు, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ, ఆపార్ట్‌మెంట్ వాసులకు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని అన్నారు.

## నేడు కేంద్ర బృందం జిల్లాలో పర్యటన

- పర్యటనకు ప్రభుత్వ శాఖల అధికారులు సిద్దంగా ఉండాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల బ్యూరో, జనవరి 11, ప్రభాతవార్త : ఈ నెల 12న కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, వికసిత్ యాత్ర నోడల్ అధికారి అజయ్ గుప్తా ఆద్వర్యంలోని బృందం జిల్లాలో వికసిత్ సంకల్ప యాత్రను పరిశీలించేందుకు రానున్న దృష్ట్యా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.

2లో..



## రెండో విడుత గొర్రెల పంపిణీకై ఎదురుచూపులు

మొదటి పేజీ తరువాయి..

కాగా మొదటి విడుత గొర్రెల పంపిణీ పూర్తి అయింది. అనంతరం రెండవ విడుత బి, రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం 2022 నుండి 2023 మధ్యన నిర్వహించారు. కాగా జగిత్యాల జిల్లాలో 18 మండలాలు ఉండగా రెండవ విడుతలో 3612 యునిట్‌లను జిల్లాలో ఎంపిక చేశారు.కాగా జిల్లాలోని 1580 యూనిట్‌లకు లబ్దిదారులు ఒక్కొక్క యూనిట్‌కు43,750 చొప్పున డిడిలు తీసి సంభందిత అధికారులకు అప్పగించారు. కాగా ఇప్పటికి సంబందిత అధికారులు ఇప్పటికి 369 యూనిట్‌లు మాత్రమే అబ్దిదారులకు అందజేశారు. ఇంక 1211 యూనిట్‌లు లబ్దిదారులకు అందజేయాల్సి ఉన్నది. కాగా జిల్లాలో 18 మండలాల్లో మండలాల వారిగా ధర్మపురి మండలంలో 365 లబ్దిదారుల ఎంపికయ్యారు. అందులో 275 యూనిట్‌లకు లబ్దిదారులు డబ్బులు చెల్లించారు. ప్రభుత్వం పంపిణీ చేసిన యునిట్‌లు 42, ప్రభుత్వం లబ్దిదారులకు పంపిణీ చేయాల్సిన యునిట్‌లు 233. భీర్‌పూర్ మండలంలో ఎంపికైన లబ్దిదారుల యునిట్‌లు 271, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 169 యునిట్‌లు, ప్రభుత్వం పంపిణీ చేసిన యునిట్‌లు 42, ప్రభుత్వం లబ్దిదారులకు పంపిణీ చేయాల్సిన యునిట్‌లు 127. బుగ్గారం మండలంలో ఎంపికైన లబ్దిదారుల యునిట్‌లు 58, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 14 యునిట్‌లు, ప్రభుత్వం యూనిట్‌లు పంపిణీ చేయలేదు.గొల్లపల్లి మండలంలో ఎంపికైన లబ్దిదారుల యునిట్‌లు 406, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 140 యునిట్‌లు, ప్రభుత్వం పంపిణీ చేసిన యునిట్‌లు 18, ప్రభుత్వం లబ్దిదారులకు పంపిణీ చేయాల్సిన యునిట్‌లు 122. ఇబ్రహీంపట్నం మండలంలో ఎంపికైన లబ్దిదారుల యునిట్‌లు 118, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 66 యునిట్‌లు, ప్రభుత్వం పంపిణీ చేసిన యునిట్‌లు 60, ప్రభుత్వం లబ్దిదారులకు పంపిణీ చేయాల్సిన యునిట్‌లు 6.గిత్యాల టౌన్ ఎంపికైన లబ్దిదారుల యునిట్‌లు 4, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 3 యునిట్‌లకు, ప్రభుత్వం ఒక్క యూనిట్‌లు కూడ పంపిణీ చేయలేదు. జగిత్యాల రూరల్ మండలంలో ఎంపికైన లబ్దిదారుల యునిట్‌లు 470, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 224 యునిట్‌లకు, ప్రభుత్వం పంపిణీ చేసిన యునిట్‌లు 87, ప్రభుత్వం లబ్దిదారులకు పంపిణీ చేయాల్సిన యునిట్‌లు 137. కథలాపూర్ మండలంలో ఎంపికైన లబ్దిదారుల యునిట్‌లు 209, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 84 యునిట్‌లకు, ప్రభుత్వం పంపిణీ చేసిన యునిట్‌లు 12, ప్రభుత్వం లబ్దిదారులకు పంపిణీ చేయాల్సిన యునిట్‌లు 72. కొడిమ్యాల మండలంలో ఎంపికైన లబ్దిదారుల యునిట్‌లు 65, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 39 యునిట్‌లకు, ప్రభుత్వం పంపిణీ చేసిన యునిట్‌లు 6, ప్రభుత్వం లబ్దిదారులకు పంపిణీ చేయాల్సిన యునిట్‌లు 33. కొరుట్ల మండలంలో ఎంపికైన లబ్దిదారుల యునిట్‌లు 362, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 14 యునిట్‌లకు, ప్రభుత్వం యూనిట్‌లు పంపిణీ చేయలేదు. మల్లాపూర్ మండలంలో ఎంపికైన లబ్దిదారుల యునిట్‌లు 47, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 21 యునిట్‌లకు, ప్రభుత్వం పంపిణీ చేసిన యునిట్‌లు20, ప్రభుత్వం లబ్దిదారులకు పంపిణీ చేయాల్సిన యునిట్‌లు 1. మల్యాల మండలంలో ఎంపికైన లబ్దిదారుల యూనిట్‌లు 161, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 116 యూనిట్‌లకు, ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిట్‌లు 30, ప్రభుత్వం లబ్దిదారులకు పంపిణీ చేయాల్సిన యూనిట్‌లు 86. మెడిపల్లి మండలంలో ఎంపికైన లబ్దిదారుల యూనిట్‌లు 197, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 91 యూనిట్‌లకు, ప్రభుత్వం ఒక్క యూనిట్ కూడ పంపిణీ చేయలేదు. మెట్‌పల్లి మండలంలో ఎంపికైన లబ్దిదారుల యూనిట్‌లు 37, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 5 యూనిట్‌లకు, ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిట్‌లు 5, పెగడపల్లి మండలంలో ఎంపికైన లబ్దిదారుల యూనిట్‌లు 320, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 103 యూనిట్‌లకు, ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిట్‌లు 24, ప్రభుత్వం లబ్దిదారులకు పంపిణీ చేయాల్సిన యూనిట్‌లు 79. రాయికల్ మండలంలో ఎంపికైన లబ్దిదారుల యూనిట్‌లు 286, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 154 యూనిట్‌లకు, ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిట్‌లు 18, ప్రభుత్వం లబ్దిదారులకు పంపిణీ చేయాల్సిన యూనిట్‌లు 136. సారంగాపూర్ మండలంలో ఎంపికైన లబ్దిదారుల యూనిట్‌లు 46, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 2 యూనిట్‌లకు, ప్రభుత్వం ఒక్క యూనిట్ కూడ పంపిణీ చేయలేదు. వెల్గటూర్ మండలంలో ఎంపికైన లబ్దిదారుల యూనిట్‌లు 190, డబ్బులు చెల్లించిన లబ్దిదారులు 60 యూనిట్‌లకు, ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిట్‌లు 29, ప్రభుత్వం లబ్దిదారులకు పంపిణీ చేయాల్సిన యూనిట్‌లు 31.ఉన్నాయి.కాగా జిల్లాలో 1580 యూనిట్‌ల లబ్దిదారులు డబ్బులు చెల్లించారు. అందులో గతంలో 369 లబ్దిదారులకు మాత్రమే గత ప్రభుత్వం గొర్రెల యునిట్‌లను పంపిణీ చేశారు.మిగితా 1211 లబ్దిదారులకు యునిట్‌లు చెల్లించాల్సి ఉంది.కాగా లబ్దిదారులు 1211 గొర్రెల యూనిట్లకు గాను 52981250 రూపాయలు చెల్లించి సంవత్సరం గడుస్తున్నప్పటికీ నేటికి గొర్రెల యూనిట్ల పంపిణీ చేయకపోవడంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు.గత ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ పథకం ప్రారంభించగానే లబ్దిదారులు డబ్బులు లేకపోయినా ఇతర వ్యక్తుల వద్ద నుండి అప్పులు తెచ్చి సంబంధిత అధికారులకు చెల్లించామని ఇప్పటికీ గొర్రెలు ఇవ్వకపోవడంతో మిత్తి భారం మీద పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. ఇప్పటికైనా గొర్రెల యూనిట్లు గాని,మిత్తితో సహా మా డబ్బులు మాకు ఇవ్వాలని లబ్దిదారులు కోరుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి,గొర్రెల యూనిట్లకై డబ్బులు చెల్లించిన లబ్దిదారులకు ఈ నూతన ప్రభుత్వం గొర్రెల యూనిట్లు కానీ మా డబ్బులు మాకైనా అందజేయాలని కోరుతున్నారు.

**గత బిఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల,కురుమలను మోసం చేసింది**

**గుంటి గంగారాం,మాజీ సర్పంచ్ బాలపల్లి,**

**జగిత్యాల జిల్లా గొర్లకాపరుల ప్రధానకార్యదర్శి**



గత బిఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల,కురుమలకు గొర్రెల పంపిణీ పథకం ద్వారా గొర్రెలు ఇస్తామని మొదటి విడుతలోనే మూడు సంవత్సరాలు గొల్లకురుమలను గొర్రెల పంపిణీలో ఇబ్బంది పెట్టడమే కాకుండా నాణ్యత లేని గొర్రెలను ఇవ్వడంతో ఆర్థికంగా,తీవ్రంగా నష్టపోయారు.అలాగే రెండో విడుత గొర్రెల పంపిణీలో జిల్లాలో 3612 యూనిట్లు ఎంపిక కాగా,లబ్దిదారులు 3612 ఎంపిక కాగా,1580 మంది లబ్దిదారులు ఒక్కొక్కరు 43750 డబ్బులు చెల్లించగా,369 యూనిట్లు మాత్రమే గత ప్రభుత్వం అందజేసింది.ఇప్పటికీ ఇంకా 1211 యూనిట్లు లబ్దిదారులకు అందజేయాల్సి ఉన్నది.52981250 డబ్బులు సంబంధిత అధికారుల వద్దనే ఉన్నాయి.లబ్దిదారులు అప్పులు చేసి గొర్రెల యూనిట్లకై చెల్లించగా,ఇప్పటికీ యూనిట్లు అందజేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**కట్టిన డబ్బులు వాపాసు ఇవ్వాలి**

**పరుమల్ల కొమురెల్లి,శ్రీకృష్ణ యాదవ సంఘం కోశాధికారి,**

**గ్రామ ధర్మారం, మండలం, జిల్లా జగిత్యాల**



రెండవ విడుత గొర్రెల పంపిణీలో లబ్దిదారులు అప్పులుచేసి డబ్బులు చెల్లించారని,సుమారు సంవత్సరం గడుస్తున్నా గొర్రెల యూనిట్లు ఇవ్వడం లేదని,ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి మిత్తితో సహా డబ్బులు చెల్లించాలని లేదా నాణ్యమైన గొర్రెలు అందజేయాలని పేర్కొన్నారు.

**నూతన ప్రభుత్వం నుండి ఎలాంటి సమాచారం లేదు.**

**పులిచింతల వేణుగోపాల్‌రావు,**

**ఉప సంచాలకులు పశువైద్య,పశు సంవర్ధకశాఖ జగిత్యాల జిల్లా**



నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రెండో విడుత గొర్రెల పంపిణీ పథకంలో ఎంపికైన లబ్దిదారులు డబ్బులు చెల్లించగా,వారికి గొర్రెల యూనిట్లు గానీ డబ్బులు కానీ చెల్లించాలని ప్రభుత్వం నుండి మాకు ఇప్పటి వరకు ఎలాంటి ఆదేశాలు జారీ కాలేదని,ప్రభుత్వం నుండి ఏమైనా ఆదేశాలు వచ్చిన వెంటనే గొర్రెల పథకం లబ్దిదారులకు గొర్రెలు యూనిట్లు కానీ,డబ్బులు కానీ వెంటనే అందజేస్తామని పేర్కొన్నారు.

## సంక్రాంతి పండగకు ఊరెళ్తున్నారా... పోలీసు వారి సూచనలు పాటించండి

మొదటి పేజీ తరువాయి..

ఈ సమయంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలని తెలిపారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి ఆభరణాలు, డబ్బులు బ్యాంక్ లాకర్లలో భద్ర పర్చుకోవాలని, లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని, బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని, తమతో పాటే తీసుకెళ్లాలని, సెలవుల్లో బయటకి వెళ్తున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్‌ను ఏర్పాటు చేసుకోవడం మంచిదని తెలిపారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు నమోదు చేసుకొని, వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామని, మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్క్ చేసుకోవాలని, ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్‌తో లాక్ వేయాలని సూచించారు. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్, సెక్యూరిటీ గార్డ్, సర్వేంట్‌గా నియమించుకోవాలని, మీ ఇంట్లో స్వీయ రక్షణ సిసి కెమరాలను అమర్చుకోవాలని, ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు మొబైల్‌లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్, ప్రత్యేకంగా చూసుకోవచ్చని, సెక్యూరిటీ సర్వేలెన్స్‌కు సిసి కెమరాలు ఉపయోగపడుతాయని, ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటికి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలని, ఇంటికి తాళం వేసిన తరువాత తాళం కనబడకుండా డోర్ కర్టన్ వేయాలని, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని, ఇంట్లో లేనప్పుడు పని మనుషుల ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలని, ఇంటి ముందు చెత్తా చెదారం, న్యూస్ పేపర్స్, పాల ప్యాకెట్లు జమా కానివ్వకుండా చూడాలని, వాటిని కూడా గమనించి, నేరస్తులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని, మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్ప వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని, లేకపోతే 100కు కాల్ చేయాలని సూచించారు.

## సబ్బితం సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సబ్బితం సర్పంచ్, ఉప సర్పంచ్‌లను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్బితం గ్రామ నివాసి కందుల అశోక్ చేసిన ఫిర్యాదుపై మండల పంచాయతీ అధికారి విచారణ జరిపి, సమర్పించిన నివేదిక ఆధారంగా పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామ సర్పంచ్ సిహెచ్.నదయ్య, ఉప సర్పంచ్ మాదాసి శ్రీనివాస్‌లు గ్రామ పంచాయతీ నిధులు 2లక్షల 2వేల 210 రూపాయలు దుర్వినియోగం చేసినట్లు గుర్తించి, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 సెక్షన్ 37 (5) ప్రకారం సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని, అలాగే అప్పటి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బి.నతీష్, కె.శ్రీనివాస్‌లకు ఛార్జ్ మెమోలు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు.

## స్వాతంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న పాత్ర కీలకం

మొదటి పేజీ తరువాయి..

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** స్వాతంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న వీరోచిత పోరాటం భావితరాలకు చాటి చెప్పాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 217వ జయంతి వేడుకలలో పాల్గొని జ్యోతి ప్రజలన చేసి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సంచార జాతికి చెందిన వడ్డే కులంలో సుబ్బన్న సుబ్బమ్మలకు 11 జనవరి 1807లో వడ్డే ఓబన్న జన్మించారన్నారు. స్వతంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న పాత్రకీలకమని, వారి వీరోచిత పోరాటం స్ఫూర్తిని భావితరాలకు చాటి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బొంతల సమ్మయ్య, ఉపాధ్యక్షులు చల్ల రాజ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కొమ్మరాజుల శ్రీనివాస్, ఒర్సు మురళి, బిక్షపతి వెంకటేష్, బొంత నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై విచారణ జరిపించాలి

మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ ప్రభుత్వం కోరితే మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించేందుకు తాము సిద్ధమన్నారు. అయోధ్యలో రామ మందిర పున: ప్రతిష్ట కార్యక్రమాన్ని కాంగ్రెస్ బహిష్కరించడం విడ్డూరమన్నారు. అది బీజేపీ కార్యక్రమం కానేకాదని, పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ప్రతి భారతీయుడు పాల్గొనే మహత్తరమైన కార్యక్రమమన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణంపై కాంగ్రెస్ విధానమేంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో గురువారం గీతాభవన్ చౌరస్తా నుండి ఎస్సారార్ కళాశాల వరకు నిర్వహించిన 3కే రన్ కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. అనంతరం ఎస్సారార్ కళాశాల విద్యార్థుల వద్ద యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఏబీవీపీ పూర్వ విద్యార్థిగా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే 3కే రన్ పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. స్వామి వివేకానంద చరిత్ర ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. విదేశాల్లో స్వామి వివేకానంద చేసిన ప్రసంగం ఎన్నటికీ మరువలేనిదన్నారు. భారతీయ సనాతన ధర్మాన్ని, సంస్కృతిని ప్రపంచానికి చాటిన వివేకానందవంటి మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగితే ఆ దేశం బాగుపడుతుందన్నారు. వివేకానంద స్ఫూర్తితో ప్రధాని మోదీ పనిచేస్తున్నారని చెప్పారు. భారత్‌ను ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దే పనిలో ఉన్నారని తెలిపారు. కానీ రాష్ట్ర పాలకులు యువతను మద్యం, డ్రగ్స్‌కు బానిసను చేస్తున్నారని ఆరోపించారు. మద్యం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.40వేల కోట్లు సంపాదిస్తుండటం బాధాకరమన్నారు. స్కూల్‌లను, ప్రభుత్వ స్థలాలను అడ్డాగా చేసుకుని చాక్లెట్ల రూపంలో యువతను కొందరు మూర్ఖులు డ్రగ్స్‌కు బానిసలను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని అడ్డుకుని భారత్‌ను శక్తివంతమైన దేశంగా మార్చాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. అయోధ్య రామయ్య అందరికీ దేవుడన్నారు. ప్రతి భారతీయుడు రాముడి విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రామ మందిర నిర్మాణం బీజేపీకి సంబంధించిన కార్యక్రమం కానేకాదన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు బహిష్కరించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ రామ మందిర నిర్మాణానికి సానుకూలమా? వ్యతిరేకమా స్పష్టం చేయాలన్నారు. పవిత్రమైన కార్యక్రమాన్ని రాజకీయం చేయడం కాంగ్రెస్‌కు తగదని హితవు పలికారు. అయోధ్య నుండి శ్రీరాముడి అక్షింతలు ఇంటింటికి వెళుతున్నాయన్నారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు జరిపించడం లేదన్నారు. కేవలం మేడిగడ్డ బ్యారేజీపైనే ఎందుకు జ్యుడిషియల్ విచారణ అడుగుతున్నారని, కాంగ్రెస్ ద్వంద్వ విధానాలకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోరితే సీబీఐ విచారణ జరిపించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ తీరు బీఆర్ఎస్ నేతల అవినీతిని కప్పిపుచ్చేలా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రజలకు మేలు జరిగే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్తిగా సహకరించేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు.

## నేడు కేంద్ర బృందం జిల్లాలో పర్యటన

మొదటి పేజీ తరువాయి..

గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్‌లో కేంద్ర బృంద పర్యటన ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర బృందం మొదట కోనరావుపేట మండలంలోని మల్కాపేట అనంతరం బోయినపల్లి మండలంలోని అనంతపల్లి గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్న దృష్ట్యా అధికారులు సర్వ సన్నద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వ శాఖలు తమ ఆక్టివిటీ, విజయ గాథలను తెలిపే స్టాల్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, డిఆర్‌డిఓ నక్క శ్రీనివాస్, డిపిఓ రవిందర్, డిడబ్ల్యుఓ లక్ష్మీరాజం, డిహెచ్ఎంఓ డాక్టర్ సుమన్ మోహన్‌రావు, డిఏఓ బాస్కర్, జిల్లా ఉద్యానవన అధికారి జ్యోతి, జిల్లా మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ జానకి తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిలో జిల్లా స్థాయిలో సుందరగిరి డైరీకి ప్రథమ స్థానం

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా స్థాయిలో పాల ఉత్పత్తిలో చిగురుమామిడి మండలం సుందరగిరి డైరీ ప్రథమ బహుమతి సాధించినట్లు డైరీ చైర్మన్ తాళ్ళపెల్లి సంపత్‌కుమార్ తెలిపారు. వీరు మాట్లాడుతూ కరీంనగర్ డైరీలోగత వారం రోజుల నుండి జరుగుతున్న సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా ఇట్టి బహుమతిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డైరీ చైర్మన్ రాజేశ్వర్ రావు చేతుల మీదుగా బుధవారం రోజున జరిగిన కార్యక్రమంలో తీసుకున్నట్లు సంపత్ తెలిపారు. ప్రతి రోజు మా సుందరగిరి డైరీలో దాదాపు 250మంది పాల ఉత్పత్తి దారుల ద్వారా 1700 లీటర్ల పాల సేకరణ జరుగుతుందని, సభ్యత్వం కలిగిన సభ్యులు మాత్రం 500మంది ఉన్నారని చైర్మన్ అంటున్నారు. డైరీ మేనేజర్, డైరెక్టర్లు, గ్రామస్థులు, సిబ్బంది సహకారంతో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రథమ స్థానాన్ని కాపాడుకోవడంలో శ్రమిస్తున్నామని చైర్మన్ సంపత్ అంటున్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో సుందరగిరి గ్రామ డైరీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కట్టడాన్ని కూల్చివేయాలని.. మాజీ వార్డు సభ్యుని ఆమరణ నిరహారదీక్ష

**- స్పందించిన అడిషనల్ కలెక్టర్.. కట్టడాలను కూల్చివేసిన మున్సిపల్ సిబ్బంది**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీ నేడు పట్టణంలో అత్యంత విలువైన ప్రాంతం. ఇప్పటికి పలువురు నిబంధనలకు విరుద్దంగా హౌసింగ్‌బోర్డు కాలనీలో నిరుపయోగంగా ఉన్న సుమారు 10కోట్ల రూపాయల భూములను పలువురు అన్యాక్రాంతం చేసారు. ఇటీవల 6వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా విలువైన భూమిని ఆక్రమించుకుని, అక్రమ నిర్మాణం చేపట్టాడు. ఆ నిర్మాణాన్ని కూల్చివేయాలంటూ మాజీ వార్డు సభ్యుడు తూడి రవిచందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత ఉన్నతాధికారులకు 15రోజుల క్రితమే సర్వే నెంబర్ 688లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని, చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆస్థిని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేసినప్పటికి అధికారుల నుండి ఆశించిన స్పందన రాకపోవడంతో గురువారం స్థానిక గాంధీచౌక్ వద్ద రవిచందర్‌రెడ్డి, మరికొంత మంది సామాజిక కార్యకర్తలతో కలిసి ఆమరణ నిరహారదీక్ష చేపట్టారు. ఈ సందర్బంగా గాంధీచౌక్ వద్ద రవిచందర్ మాట్లాడుతూ హౌసింగ్‌బోర్డు కాలనీలో విలువైన కొట్లాది రూపాయల భూములు నిబంధనలకు విరుద్దంగా ఇప్పటికే పలువురు ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టారని, సమగ్ర సర్వే నిర్వహించి ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాలని రవిచందర్ డిమాండ్ చేసారు. ఇంతలోనే ఆనుకోకుండా కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి లక్ష్మికిరణ్ జమ్మికుంట గాంధీచౌక్ మీదుగా పట్టణ శివారులో ఉన్న ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) గోదాంలను పరిశీలించేందుకు అటువైపుగా వచ్చారు. స్థానిక అధికారుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించడంతో మున్సిపల్ సిబ్బంది అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి, ఇది ప్రభుత్వ మీది..



ఎవరు ఆక్రమించిన చట్టరిత్యా చర్యలు తీసుకోబడుతుందని బోర్డు పెట్టడంతో గాంధీచౌక్ వద్ద రవిచందర్‌రెడ్డి ఆమరణ దీక్ష విరమింపజేసారు. ఈ దీక్ష శిబిరంలో పట్టణ బిజెపి అధ్యక్షులు జీడి మల్లేష్, అక్బర్, జగన్, పాషాలతో పాటు పలువురు పాల్గొన్నారు. ఆమరణ నిరహార దీక్ష సంఘటన పట్టణంలో సోషల్ మీడియాల ద్వారా దావనంగా వ్యాపించింది.

**ఆక్రమణపై వార్డు కౌన్సిలర్ నరేష్ వివరణ..** జమ్మికుంట 6వ వార్డు పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న ప్రభుత్వ భూమిని తాను ఎలాంటి కబ్జా చేయలేదని, శాశ్వత నిర్మాణాలు చేపట్టలేదని, అన్యాక్రాంతాలు జరుగుతున్నాయన్న ఆవేదనతో కాలనీలోని యువకుల కోసం జిమ్ పక్కనే విశ్రాంతి గదిని నిర్మాణం చేపట్టామని నరేష్ వివరించారు. నేనంటే గిట్టని అగ్రవర్ణాల బిజెపి పార్టీ నాయకులు తనపై వ్యక్తిగతంగా అనిచివేయాలని కుట్రలు పొందుతున్నారని, హౌసింగ్ బోర్డు అభివృద్దికి కట్టుబడి పనిచేస్తున్నానని, తనకు ప్రజల నుండి వస్తున్న ఆధారణను జీర్ణించుకోలేని కొన్ని రాజకీయ శక్తులు నాపై బురదజల్లుతున్నారని కౌన్సిలర్ నరేష్ వివరించారు.

# వడ్డె రాజన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**భావితరాల వారికి ఆయన పోరాట ప్రతిమలు తెలియజేయాలి**

**ధర్మపురి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుల వడ్డె రాజన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని,భావితరాల వారికి ఆయన పోరాటం ప్రతిమలు తెలియజేయాలని ధర్మపురి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.గురువారం రోజున ఓబన్న 217వ జయంతి సందర్బంగా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి ముఖ్య అతిథిగా పాల్గొన్న విప్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మొట్టమొదటి సారిగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.1807 జనవరి 11న కర్నూల్‌లో జన్మించిన ఆయన పోరాట స్పూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.10 వేల మందితో సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో పోరాడిన మహోన్నత వ్యక్తి అని అభివర్ణించారు.ఒడ్డెర కులస్తుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.రాష్ట్రంలో నివసిస్తున్న ఒడ్డెర కులస్తుల కష్టసుఖాలు పరిశీలించి వారి కుటుంబాలకు ప్రభుత్వం నుండి సహకారం అందజేసేందుకు కృషిచేస్తానని అన్నారు.ఒడ్డెర కుటుంబాల్లోని భార్యభర్తలు కష్టపడి జీవితం సాగించేవారని అన్నారు.ఒడ్డెరాలను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువస్తానని తెలిపారు.నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.జిల్లాలోని ఒడ్డెర కులస్తులకు సహకారం అందిస్తామని తెలిపారు.పేదల సంక్షేమం,జిల్లా సమగ్రాభివృద్ధికి కలసికట్టుగా కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో చరిత్ర సృష్టించిన ఓబన్న చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు.కష్టాలనే నమ్ముకున్న ఒడ్డెర కుటుంబాలను ప్రభుత్వం నుండి సహకారం అందించాలని కోరారు.స్వేచ్ఛ,సమానత్వం,కోసంపాటుపడిన మహోన్నత వ్యక్తి అని అభివర్ణించారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ వడ్డె ఓబన్నను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.గొప్పవారిని స్మరించుకొని స్పూర్తిగా తీసుకోవాలని అన్నారు.వడ్డె కులస్తుల సామాజిక ఆర్థిక స్థితిగతులు పెంపొందించే దిశగా అడుగులు వేయాలని అన్నారు.గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసిబంధు పథకాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు.అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ మహోన్నతులు,స్వాతంత్ర్య సమరయోధులు జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించుకోవడం జరుగుతుందని,వడ్డెర ఓబన్న జయంతి



వేడుకను మొట్టమొదటి సారిగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు.వడ్డెరులు కష్టపడేతత్వం ఉందని,స్వతంత్ర్య జీవులని,ఓర్పు ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.ఆనాటి ఉద్యమకారుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు.ఒడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలయ్య మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలో పుట్టిన ఓబన్న ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొని సైన్యాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని,శిస్తుల వసూళ్లకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అని అన్నారు.భవన నిర్మాణాలకు అవసరమైన రాయి కొట్టడం ఒడ్డెర కులస్తుల జీవనోపాధి అని అన్నారు.కష్టార్జితంతోనే జీవనం సాగిస్తారని అన్నారు.ఆధునిక యోగంలో క్రషర్స్ రావడంతో జీవనోపాధి కష్టతరంగా మారిందని అన్నారు.ప్రభుత్వాలు ఒడ్డెర కులస్తులకు జీవనోపాధి కల్పించాలని కోరారు.అలాగే ఎస్టీ జాబితాలో ఒడ్డెర కులస్తులను చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి సాయిబాబా,మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్,సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్‌కుమార్,బిసి,ఒడ్డెర కుల సంఘాల నాయకులు,కలెక్టరేట్‌లోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# నల్ల పోచమ్మ ఆలయ భూమి కబ్జా



**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయ భూమిని నిర్మాణ సమయంలో ఒక గుంట భూమిని కనకం మదునయ్య అనే వ్యక్తి దానంగా అందజేశారు. తన గుంట భూమితో పాటు ఆలయంకు సంబంధించిన భూమిని కూడా చదును చేశారని అబ్బాపూర్ గ్రామానికి చెందిన గ్రామప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి భూ రెవెన్యూ రికార్డుల ప్రకారం పోచమ్మ ఆలయ నిర్మాణానికి కేటాయించిన భూమికి హద్దురాలు నిర్మించి ఆలయ భూములకు రక్షణ కల్పించాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

# కేటీఆర్, రసమయిపై ఆరోపణలు చేస్తే ఖబర్దార్

**బిఆర్ఎస్ నియోజకవర్గం అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి**



**మానకొండూర్, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్య రసమయి బాలకిషన్ పై డిసిసి అధికార ప్రతినిధి గాదం స్వామియాదవ్ స్థాయిని మరిచి ఆరోపణలు చేస్తే ఊరుకునేదే లేదని ఖబర్దార్ అని బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే రసమయిపై డిసిసి అధికార ప్రతినిధి గాదం స్వామియాదవ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని, చేసిన ఆరోపణలు తక్షణమే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. కేటీఆర్‌ను విమర్శించే స్థాయి స్వామియాదవ్‌కు లేదని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర ఐటీని పరుగులు పెట్టించిన ఘనత కేటీఆర్ దేనన్నారు. కేటీఆర్ యువతకు ఐకాన్ అని, కేటీఆర్ ఎంతోమందికి స్పూర్తినిచ్చి యువతను అన్ని రంగాల్లో దూసుకు వెళ్లెదందుకు మార్గదర్శకమని అలాంటి గొప్ప నాయకత్వ లక్షణాలు ఉన్న నేతలను విమర్శించిడం సిగ్గుచేటు అన్నారు. కేటీఆర్, రసమయిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గాదం స్వామియాదవ్ వెంటనే క్షమాపణ చేప్పాలని, లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కేటీఆర్‌లాంటి నేతను విమర్శించేముందు స్వామియాదవ్ తన స్థాయిని తెలుసుకొని మాట్లాడాలని యాదగిరి హెచ్చరించారు.

# ఫిబ్రవరి మాసంలోగా ఇంటి పన్నులు, కరెంట్ బిల్లులు వసూళ్లు పూర్తి చేయాలి

**- గ్రామపంచాయతీల భవనాలను త్వరగా పూర్తి చేయాలి - అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఇంటి పన్నులు, కరెంట్ బిల్లులు ఫిబ్రవరి 2024 మాసంలోగా వసూలు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, జూనియర్ ఇంజనీర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద ప్రతిరోజు ప్రతి గ్రామపంచాయతీలో 50 మంది కూలీలు ఖచ్చితంగా హాజరు కావాలన్నారు. వ్యవసాయ అనుబంద, సహజ వనరులు, వ్యక్తిగత పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 2023-24లో హార్టికల్చర్ ప్లాంటేషన్ క్రింద నిర్దేశించిన లక్ష్యం ప్రకారం పనుల మంజూరు తీసుకొని ప్లాంటేషన్ పూర్తి చేయాలని, నర్సరీలు 100 శాతం బ్యాగ్ ఫిల్లింగ్, విత్తనాలు వేయుపనిని పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, మండల పరిషత్ డెవలప్మెంట్ ప్లాన్ నిర్ణీత సమయంలో తయారు చేయాలన్నారు. ఫిబ్రవరి 2024లోపు ఇంటి పన్నులు కరెంట్ బిల్లులు వసూళ్లు పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డిఓ ఎల్.శ్రీలత, జడ్పీ సీఈఓ పవన్ కుమార్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, అదనపు డిఆర్డిఓ సంధ్యారాణి, డివిజనల్ పంచాయతీ అధికారి జి.లత, సహాయ పథక సంచాలకులు డాక్టర్ పి.కృష్ణ, ఎంపీడీఓలు పాల్గొన్నారు.



కోరుట్ల వార్త

# సిద్ధార్థ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని సిద్ధార్థ గ్లోబల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలను గురువారం నిర్వహించారు. పండుగల్లో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉందని, పండుగ వైభవం చాలా గొప్పనైనదని పాఠశాల కరస్పాండెంట్ ఎక్కల్‌దేవి బాలాజీ దామోదర్ అన్నారు. ముందుగా పాఠశాల ఆవరణలో సరస్వతీ, శ్రీకృష్ణుని విగ్రహాలకు, హరిదాసుల, గంగిరెద్దుల వేషధారణలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పల్లెలో చాల గొప్పగా సంస్కృతి, సాంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొని వైభవంగా ఆకాశమే హదు ్దగా అన్నట్టుగా పండుగ జరుపుకుంటారన్నారు. మకర సంక్రాంతి కంటే ముందు, తర్వాత వచ్చే రోజులుగా పరిగణించబడు బోగి, కనుమ ప్రత్యేకత చాలా ఉన్నదని పండగలే సంక్రాంతి పండుగను పరిపూర్ణంగా చేస్తుందన్నారు. బోగి మంటలలో చెడును పారద్రోలి మంచిని ఆహ్వానిస్తూ జీవితం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. పాఠశాల ఉపాధ్యక్షుడు కటుకం జగదీశ్వర్, ప్రిన్సిపాల్ కటుకం వినోద, ఉపాధ్యాయులు నవీన్, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై కిరణ్‌కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ దృష్ట్యా ఊరు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల ఎస్సై కిరణ్‌కుమార్ అన్నారు. పట్టణంలో సంక్రాంతి పండుగకు ఊరు వెళ్లేవారు మీ ఇండ్లు దొంగల బారిన పడకుండా జాగ్రత్తగా చూసుకోవాలని ఆటో ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరు వెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, బంగారు, డబ్బులు ఊరు వెళ్లే ముందు బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు.

## ట్రేడ్ లైసెన్స్‌లను రెన్యూవల్ చేసుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలోని వ్యాపార సముదాయాల యాజమానులు 2023-24ఆర్థిక సంవత్సరానికి గానూ ట్రేడ్ లైసెన్స్‌ను రెన్యూవల్ చేయించుకోవాలని మునిసిపల్ కమీషనర్ రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారు క్త్ర ట్రేడ్ లైసెన్స్ కోసం మీ సేవా కేంద్రాల్లో అప్లై చేసుకోవాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ తీసుకొని వారిపై తెలంగాణ పురపాలక చట్టం 2019ప్రకారం చట్టపరమైన చర్యలతో పాటూ లైసెన్స్‌లు తనిఖీ చేయడానికి వచ్చినపుడు లైసెన్స్‌లు రెన్యూవల్ చేసుకొని వారికి జరినామాలు విధించబడుతుందన్నారు. హాస్పటల్స్, హోటల్స్, కొబ్బరి బొండల దుకాణాలు, రెస్టారెంట్, చికెన్‌సెంటర్ నిర్వాహకులు యూజర్ చార్జెస్ చెల్లించి రసీదు పొందాలని సూచించారు.

## శ్రీమల్లికార్జున ఆలయానికి రూ. 2లక్షలు

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలోని శ్రీమల్లికార్జున (మల్లన్న) స్వామి దేవాలయ అభివృద్ధి కోసం జడ్పీ నిధులు నుండి రూ. 2లక్షలు నిధులు మంజూరీ కాగా అట్టి ప్రొసిడింగ్‌ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్యలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, నాయకులు వర్దినేని నాగేశ్వర్‌రావు, గజ్జెల స్వామి, గణేష్, రవి, మహేందర్, రాజం, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గోడ కూలి గుర్తు తెలియని వ్యక్తి మృతి

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని టీచర్స్ క్లబ్‌రోడ్‌లో ప్రమాదవశాత్తు గోడ కూలి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. మృతుని ఒంటిపై బ్లూ, పింక్ రంగుల టీషర్ట్ ఉందని, వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



## ప్రభుత్వ ఆస్పత్రిలోనే గర్భిణీలకు మెరుగైన ప్రసూతి సేవలు

### జిల్లా సామాజిక ఆరోగ్య కేంద్ర సూపరిన్‌డెంట్ మురళీధర్‌రావు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అన్ని సౌకర్యాలతో గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన ప్రసూతి సేవలు అందిస్తున్నట్లు జిల్లా సామాజిక ఆరోగ్య కేంద్ర సూపరిన్‌డెంట్ డాక్టర్ మురళీధర్‌రావు అన్నారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మేగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. 62 మంది గర్భిణీ స్త్రీలను పరిక్షించి వారికి తగిన వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరిన్‌డెంట్ మాట్లాడుతూ గర్భిణీ సమయంలో గర్భిణీ స్త్రీ తీసుకోవల్సిన ఆహార నియమాలు, వ్యాయామాలపై అవగాహన కల్పించారు. మొదటి విడత, రెండవ విడత ఏ సమయంలో గర్భిణీకి పరిక్షలు నిర్వహించాలన్నది క్లుప్తంగా వివరించారు. హై రిస్క్ ఉన్న గర్భిణీలకు ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. గర్భిణీ సమయంలో ఆరోగ్యపరంగా వచ్చే రక్తహీనత, బీపీ, షుగర్, థైరాయిడ్, ఇన్‌పేక్షన్స్ మొదలయిన వాటిని గుర్తించి వాటికి కావల్సిన చికిత్సలు, సంప్రదించాల్సిన వైద్యులను ప్రభుత్వ ఆస్పత్రిలో తెలుపబడి చికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. పరీక్షల కోసం 102 వాహనం, ప్రసూతి కోరకు 108 వాహనం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. గర్భిణీ స్త్రీలు ప్రతి ఒక్కరు ప్రాంతీయ ఆస్పత్రులయిన గంభీరావుపేట, సిరిసిల్ల, వేములవాడలలో కాన్పులు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రులలో నార్మల్ డెలివరీలు అధికంగా అయ్యే అవకాశాలుంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్ర సూపరిన్‌డెంట్ ఎ.వి. శ్రీనివాస్, వైద్యులు సుస్మిత, కిరణ్మయి, లింగన్నపేట వైద్యాధికారి వేణుగోపాల్, సృజన్, సుష్మ, సింధూజ, ఆస్పత్రి సిబ్బంది శిరిష, జిన్ని, సత్తవ్వ, రూబీనా, విజయ్, సతీష్‌లతో పాటు పలు గ్రామాలకు చెందిన ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చేయూత

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ గురువారం చేయూత నందించారు. మండల కేంద్రానికి చెందిన మృతులు టేకుమల్ల రాజశేఖర్, మహ్మద్ గౌస్, ఈరబోయిన బాలయ్యలు ఇటివల మృతి చెందగా వారి కుటుంబాలకు వితరణగా బియ్యం అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎడబోయిన ప్రభాకర్, మల్యాల రాజువీర్, అరవింద్, చందు, నరేష్, అర్మాన్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసీఎస్ఎస్ఆర్ డాక్టోరల్ ఫెల్లోషిప్‌కు ఎంపికయిన దమ్మన్నపేట వాసి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన లోక్యానాయక్, సత్తవ్వ కుమారుడైన డాక్టర్ విస్లావత్ సురేందర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) పోస్ట్-డాక్టోరల్ షెలోషిప్‌కి ఎంపిక కావడం జరిగింది. నిబద్ధత అకింతభావంతో వ్యాయమ విద్యలో పరిశోధనను ముందుకు తీసుకెళ్లి ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్‌కు డాక్టర్ సురేందర్ అర్హత సాధించడం పట్ల గ్రామస్థులు గురువారం అభినందిస్తున్నారు. ఇంతకు ముందు సురేందర్ పాండిచ్చేరి యూనివర్సిటీ నుండి డాక్టరేట్ డిగ్రీని పొందడం జరిగింది. ప్రస్తుతం తాను తెలంగాణ రాజన్న జోన్‌లోని పాఠశాల విద్యార్థులపైన తన పరిశోధన కొనసాగించనున్నారు.

## జాతీయ రహదారిపై గుంతలు పూడ్చివేత

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని నందీ చౌరస్తాలో జాతీయ రహదారి ముందు రోడ్డు పెద్దగా గుంతలు పడ్డాయి. ఇది గమనించిన ఎస్సై కిరణ్‌కుమార్ వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదానికి గురి కాకూడదనే సదుద్దేశ్యంతో రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చివేయించారు. ఎస్సై కిరణ్‌కుమార్ చేసిన పనికి వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

## సొంతగూటికి చేరిన కౌన్సిలర్

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని 18వ వార్డు కౌన్సిలర్ పర్వాత్‌రహీం గత ఆరు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుండి సొంత పార్టీ చేరగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ ఎవ్వరం సైతం పార్టీ మారే ఉద్దేశ్యం లేదని, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ నాయకత్వంలో పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, నాయకులు ఫహీం, సజ్జు, బాబా, లక్ష్మీనారాయణ, మురళి, సనావొద్దీన్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో అభివృద్ధి లేకనే అవిశ్వాసానికి వెళ్లాం

వెల్గటూర్,ప్రభాతవార్త : దళిత మహిళపై అవిశ్వాసం పెట్టారని కన్నీరు పెడుతూ వెల్గటూర్ ఎంపిపి కునమల్ల లక్ష్మి చేసిన అనుచిత వ్యాఖ్యలను అంబారిపేట మహిళా ఎంపిటిసి జాడీ సుజాత-రాజేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గెల్లు శేఖర్ తీవ్రంగా ఖండించారు.వెల్గటూర్ మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానానికి పదిమంది ఎంపిటిసి సభ్యులంతా కలిసి ఇండిపెండెంట్ అభ్యర్థి అయిన తనను ఎంపిక చేసుకొని అవిశ్వాస తీర్మానానికి ఆర్డీవోకు నోటీస్ ఇచ్చారని అంబారిపేట ఎంపిటిసి సుజాత తెలిపారు.మా అవసరాల కోసం ఎమ్మెల్యేను మాజీ ఎంపిపి,ఇతర నాయకులను కలిసి సమస్యలను చెప్పుకుంటాం అని అన్నారు.అంతమాత్రంతో వారిపై బురద జల్లడం కరెక్ట్ కాదని మండిపడ్డారు.ప్రజలతో మమేకమై పరిపాలన సాగించామని ప్రగల్భాలు పలుకుతున్న ప్రస్తుత ఎంపిపి ఏనాడైన ఒక సర్పంచ్ ఎంపిటిసిలతో సఖ్యతగా ఉండా అంటూ



విమర్శించారు.సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదు.కనీస గౌరవం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సర్పంచులకు బిల్లులు రాలేదని సర్వసభ్య సమావేశంలో పలుమార్లు విన్నవించుకున్న వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని,ఒక్కనాడు కూడా సర్వసభ్య సమావేశానికి మంత్రికి ఎందుకు తీసుకురాలేదో చెప్పాలని ప్రశ్నించారు.గౌరవ సభ్యులతో సఖ్యత కొరవడినందుననే ఎంపిపిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు.దళిత మహిళపై అవిశ్వాసం పెట్టారని గగ్గోలు పెడుతున్నావు.మరి నేనెవరు దళితురాలనుకాదా అందరికీ అవకాశం రావద్దా అంటూ ప్రశ్నించారు.తిన్నరేవును మరిచి,స్థాయికి మించి,కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మాజీ ఎంపిపి పోనుగోటి శ్రీనివాసరావుపై ఆరోపణలు చేశారు. భవిష్యత్తులో వీటిపై తగిన మూల్యం చెల్లించుకుంటావని హెచ్చరించారు.సర్పంచ్ బిల్లులు రావడం లేదని సర్వసభ్య సమావేశంలో పలుమార్లు విన్నవించుకున్న ఎన్నడూ పట్టించుకోని నీకు కాంగ్రెస్ ప్రజాపాలన గురించి మీరు విమర్శించే స్థాయి మీకు లేదన్నారు.ప్రజలు,కార్యకర్తలు,నాయకులను బెదిరించి కేసులు పెట్టి లోపలేసి చిత్రహింసలు పెట్టారు.అందుకే మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పారని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి,యూత్ అధ్యక్షులు పూదరి రమేష్,ఎంపిటిసిలు రంగు తిరుపతి,అనుమాల మంజుల-శ్రీనివాస్,గొల్లపల్లి శ్రీజ-మల్లేష్, జాడి సుజాత-రాజేశం,సర్పంచ్ మెరుగు మురళి,గెల్లు శేఖర్,గండ్ర శ్రీకాంత్‌రావు, సందీప్‌రెడ్డి,గొల్ల తిరుపతి,బొడుక గంగయ్య,మెరుగు నరేష్, బందెల ఉదయ్,గుమ్ముల వెంకటేష్,గుమ్ముల అజయ్, వెలగందుల సంతోష్, తిరుపతి, లక్ష్మణ్,రేగుంట నర్సయ్య,ఎనుగందుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.




## మానస ఎక్సెలెన్స్‌లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని మానస ఎక్సలెన్స్ పాఠశాలలో గురువారం రోజున ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రజితారావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి,పొంగలి తయారుచేసి,చిన్నారులపై భోగి పండ్లు పోశారు.తదుపరి భోగి మంటలు వెలిగించి,నృత్యాలు,బొమ్మల కొలువు కార్యక్రమాలతో ,హరిదాసు కీర్తనల మధ్య అంగరంగ వైభవంగా పాఠశాల ప్రాంగణం మొత్తం సంక్రాంతి పండుగ వాతావరణంతో వెల్లివిరిసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రజితరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టత తెలియజేసి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీధర్‌రావు, హరిచరణ్‌రావు, మౌనికరావు,సుమన్ రావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గల్ఫ్ హామీల అమలు కోసం కుంతియా చొరవ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఇచ్చిన హామీల అమలు కోసం తాను చొరవ తీసుకోని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో చర్చించనున్నట్లు ఎఐసిసి నాయకులు రామచంద్ర కుంతియా గురువారం తెలిపారు.గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు,ఎన్నారై పాలసీ ఏర్పాటుకు చర్యలు చేపట్టడంతో పాటు అత్యవసరంగా గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడానికి జీవో విడుదల గురించి ప్రత్యేకంగా సిఎంతో చర్చిస్తామని అన్నారు.కుంతియా హైదరాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా టిపిసిసి ఎన్నారై సెల్ బృందం గోల్కొండ హోటల్‌లో స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీగా ఏడు సంవత్సరాలు సేవలందించి పార్టీ బలోపేతానికి కృషిచేసి నేటి గెలుపుకు బాటలు వేసిన కుంతియాను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. టిపిసిసి ఎన్నారై సెల్‌చైర్మన్ డా.బిఎం వినోద్‌కుమార్, టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి,టిపిసిసి ఎన్నారై సెల్ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,గల్ఫ్ జెఎసి నాయకులు స్వదేశ్ పరికిపండ్ల, గంగుల మురళీధర్‌రెడ్డి,బాదాల జితేందర్‌రెడ్డి,కాంగ్రెస్ మానిఫెస్టో కమిటీ సభ్యులు ప్రొ.ఆల్డాస్ జానయ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భార్య వేధింపులతో భర్త ఆత్మహత్య

వెల్గటూర్,ప్రభాతవార్త :



వెల్గటూర్ మండలం జగదేవుపేట గ్రామానికి చెందిన మానుపాటి రవీందర్(31) తన భార్య సౌందర్య వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందడాన్ని ఎస్ఐ శ్వేత తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం జగదేవ్‌పేట గ్రామానికి చెందిన మానుపాటి రవీందర్ గత నెల 22న భార్య వేధింపులు తాళలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడి హైదరాబాద్‌లో 20 రోజుల పాటు చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడని తెలిపారు.మృతుడి భార్య సౌందర్య ఇతరులతో అక్రమ సంబంధం పెట్టుకొని వారి కుటుంబ సభ్యులతో కలిసి తరుచుగా వేధింపులకు గురిచేస్తుంది.ఆ వేధింపులు తాళలేక జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు.ఇతనికి సౌందర్యతో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం కాగా ఒక కూతురు,కుమారుడు ఉన్నారు.మృతుని తండ్రి కనుకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్వేత తెలిపారు.

## విధి నిర్వహణలో ఉన్న విఆర్ఎ మృతి

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడి మ్యాల మండల కేంద్రంలోని తహ శీల్దార్ కార్యాల యంలో గురువారం విఆర్ఎ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మండలకేంద్రంకు చెందిన గుమ్మడి ధర్మపురి(58) రోజు వారి విధులు నిమిత్తం కార్యాలయానికి వచ్చి విధిలో నిమగ్నమై ఉండగా అకస్మాత్తుగా కుప్పకూలి చనిపోయాడని కార్యాలయం సిబ్బంది తెలిపారు.మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్ ఎన్నారై కన్వీనర్‌గా మంద భీంరెడ్డి నియామకం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రవాస భారతీయుల విభాగం (టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్‌గా వలస వ్యవహారాల విశ్లేషకులు,ప్రముఖ ప్రవాసి కార్మిక నాయకుడు మంద భీంరెడ్డిని నియమిస్తూ టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ డా.బిఎం వినోద్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రవాసి భారతీయ దివాస్ సందర్భంగా హైదరాబాద్‌లో నియామక పత్రాన్ని అందజేశారు.కాంగ్రెస్‌పార్టీకి సేవ చేయడానికి గురుతరమైన బాధ్యత స్వీకరించాలని ఆశీర్వదించిన ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డికి టిపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి, నియామకపత్రం ఇచ్చిన కాంగ్రెస్ ఎన్నారై సెల్ చైర్మన్ డా.వినోద్‌కుమార్‌కు మంద భీంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల అర్బన్ మండల ఎంపిపి ములాసపు లక్ష్మి అత్తమ్మ ములాసపు రాజమ్మ (తిప్పన్నపేట) అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పిచైర్మన్ దావ వసంతసురేష్.వెంట రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,మాజీ సర్పంచ్ రౌతు గంగాధర్,యూత్ నాయకులు ములాసపు మహేష్,వార్డు సభ్యులు భోగ సత్తన్న,మాజీ వైస్ ఎంపిపి గంగం మహేష్,హైదర్‌పల్లి ఉపసర్పంచ్ గంగాధర్,మాల మహానాడు నాయకులు చింతకుంట్ల గంగాధర్,గ్రామస్తులు ఉన్నారు.మండలంలో జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పారిపెల్లి రామ్‌రెడ్డి అనారోగ్యంతో మరణించగా వారికుటుంబ సభ్యులను



పరామర్శించి,పార్టీపరంగా అండగా ఉంటామని ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ,జెడ్పిచైర్మన్ దావ వసంతసురేష్.వెంట మండల పార్టీ అధ్యక్షులు దావ వసంతసురేష్.వెంట మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, ఎంపిటిసి రెడ్డి రత్న రవి,ఉపసర్పంచ్ గంగారెడ్డి, నాయకులు కడ మహేష్, పడిగెల గంగారెడ్డి, నక్క హరీష్, శేఖర్, మల్లేష్,రాకేష్,తదితరులు ఉన్నారు.పట్టణంలో జగిత్యాల పట్టణ 15వ వార్డు శంకులపల్లికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త చిత్తారి రమేష్ తమ్ముడు చిత్తారి మహేష్ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,అన్ని విధాలుగా అండగా ఉంటామని,ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట కౌన్సిలర్ తోట మల్లికార్జున్ నాయకులు ఏనుగుల రాజు,బొక్కల రాజేందర్,రమేష్ తదితరులు ఉన్నారు.రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.జగిత్యాల పట్టణ 12వ వార్డు బిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఉప్పరి రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు దామోదర్‌రావు,బాలె శంకర్,మ్యాకల పవన్,తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసిన

### ఆర్ అండ్ బి డిప్యూటీ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటరమణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన రోడ్డు భవనాల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధు,మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయడం జరిగింది.

# అన్ని వ్యవసాయ పంప్‌సెట్‌లకు జియో ట్యాగింగ్ చేయాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని 58516 వ్యవసాయ పంప్‌సెట్‌లకు ఫిబ్రవరి 28లోగా జియో ట్యాగింగ్ తప్పనిసరిగా చేయాలని మెట్‌పల్లి డిఈ పెందోట తిరుపతి ఆపరేషన్ ఇంజనీర్లను ఆదేశించారు. గురువారం మెట్‌పల్లి డివిజన్ కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమీక్ష సమావేశంలో జియో ట్యాగింగ్ యొక్క ఆవశ్యత గురించి డిఈ తిరుపతి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సంస్థ అంతర్గత సామర్థ్యం పెంచుకోనుటకు డివిజన్ పరిధిలోగల ప్రతి విద్యుత్ వ్యవసాయ పంపుసెట్‌లు సర్వే చేసి మ్యాపింగ్ చేసినట్లయితే భవిష్యత్‌లో రైతులు వినియోగదారులకు తక్కువ సమయంలో నాణ్యమైన సేవలు అందించవచ్చని తెలిపారు. డివిజన్ పరిధిలోని మొత్తం 8 మండలాలు, 14 ఆపరేషన్ సెక్షన్లు, 19 33కెవి ఫీడర్లు, 257 11కెవి ఫీడర్లు, 54 33/11 కెవి సబ్‌స్టేషన్లు 127 గ్రామాలలో విస్తరించి ఉన్న 10130 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల కింద గల 58516 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లను ఆకాంక్ష, రేఖాంశాల ఆధారంగా కంప్యూటరీకరించడానికి క్షేత్రస్థాయిలో జూనియర్ లైన్మెన్ స్థాయి నుండి ఏడిఈ వరకు కృషి చేయాలని సూచించారు. అందుకు రైతులు సహకరించాలని కోరారు.

**జియో ట్యాగింగ్ వలన కలిగే ప్రయోజనాలు..**

గతంలో వ్యవసాయ విద్యుత్ వినియోగం లెక్కించడానికి ప్రతి మండలానికి పది వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు అమర్చి వాటి మీద నమోదైన వినియోగం ప్రకారం ఆ మండలంలో ఎంత మొత్తంలో వ్యవసాయంపై వినియోగం జరిగిందని లెక్కకట్టేవారు. దానిని ఆధారం చేసుకుని ప్రభుత్వానికి సబ్సిడి కొరకు నివేదికలు పంపేవారు. ఇందువలన జరిగిన వినియోగం సరిగా ప్రతిబింబించక సంస్థకు రావాల్సిన రెవెన్యూ కోల్పోవాల్సి వచ్చేది. ఎనర్జీ అడిట్ కూడా సరిగా జరగక డిస్ట్రిబ్యూషన్ నష్టాలు వ్యవసాయ రంగంలో ఎంత అనేది లెక్క తేలేది కాదు. విద్యుత్ నెట్‌వర్క్‌లో ఏదైనా సమస్య తలెత్తినప్పుడు సిబ్బంది ఆ ప్రాంతాన్ని గుర్తించడం, సకాలంలో ఆ ప్రాంతానికి చేరుకోడం అలస్యమయ్యేది. సిబ్బంది సమయం కూడ వృథా అయ్యేది. మ్యాపింగ్ వలన రైతులకు నాణ్యమైన సేవలు అందించబడుతాయి. వేలాది ట్రాన్స్‌ఫార్మర్లలో ఓవర్ లోడ్ సమస్యలు గుర్తించడానికి అందుకు తక్షణ చర్యలు తీసుకోవడానికి ఈ టాగింగ్ దోహదపడుతుంది. విద్యుత్ వ్యవస్థ కంప్యూటరీకరణ వలన రైతులు ఉపయోగించే నీటి వనరులు, బోర్లు, బావులు తదితరాల వల్ల విద్యుత్ వినియోగం ఏ ప్రాంతానికి ఎక్కువ అవసరం ఉన్నది అన్న విషయం తేలికగా



తెలుసుకునే అవకాశం ఉంది. రైతులు వారి పంపుసెట్లు కష్టమర్ చార్జీలు చెల్లించేటప్పుడు ఏ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో ఉన్నారో తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి సిబ్బందికి సులువు అవుతుంది. ఖచ్చితమైన ఎనర్జీ అడిట్ నిర్వహించడానికి వీలు అవుతుంది. కావున డివిజన్ పరిధిలో ప్రతి ఉద్యోగి క్షేత్రస్థాయిలో పర్యటించి మ్యాపింగ్ సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ డిస్కంకు నూతనంగా ప్రభుత్వం నియమించిన యువ ఐఎఎస్ అధికారి వరుణ్‌రెడ్డి ఈ యాప్ రూపొందించి ఉద్యోగులకు అందజేశారు. ఉద్యమస్పూర్తితో ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొనాలని ఆదేశాలు జారీ చేసి ఉన్నారాని తెలిపారు. ఈ సమావేశంలో మెట్‌పల్లి, కోరుట్ల ఏడిఈలు మనోహర్, శ్రీనివాసరావు, అంజనేయరావు, రఘుపతి, వివిధ మండలాల ఏఈలు, సబ్ ఇంజనీర్లు, ఏఏఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారి - బార్ వ్యాపారి..!

-వైరలవుతున్న ఆడియో

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

గ్రామాల్లో, మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో ఓ బెల్ట్ దుకాణానికి సర్కిల్ పరిధిలో సైతం బెల్టు షాపులకు మద్యం అమ్మడం విషయంలో ఎక్సైజ్ అధికారి...పట్టణంలోని ఓ బార్ భాగస్వామికి మధ్య జరిగిన ఫోన్ సంభాషణ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండడం పట్ల... అందరి దృష్టి ఇదే టాపిక్‌పై మళ్ళింది. ఫోన్ సంబాషణలో భాగంగా...సదరు బార్ భాగస్వామి ఎక్సైజ్ అధికారికి ఫోన్ చేసి తమ బార్ నుండి కొనుగోలు చేస్తున్న బెల్టుషాపు నిర్వహకుడి వద్దకు వెళ్ళి ఎందుకు బెదిరించారాని ప్రశ్నించారు. దీనికి సదరు అధికారి బార్ల నుండి మద్యం బయటకు పోవొద్దని, అవసరమైతే బెల్ట్‌షాపులకు వైన్స్‌షాపుల నుండి తెప్పించుకొమ్మని బదులిచ్చారు. ఓ అధికారిగా మీరు బెల్ట్ షాపులకు వైన్స్‌షాపుల నుండి మద్యం తెప్పించుకొమ్మని ఎలా చెప్పగలుగుతున్నారు...అంటూ వ్యాపారి నిలదీశారు. ఇరువురి మధ్య మాట...మాట పెరిగి తీవ్ర వాగ్వాదం జరిగింది. ఇదంతా బార్ వ్యాపారి ఫోన్‌లో రికార్డు చేయగా..ఆ ఆడియోను పలు వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేశాడు. విషయం తెలుసుకున్న ఎక్సైజ్ ఆధికారి మళ్ళీ వ్యాపారికి ఫోన్ చేసి...ఫోన్ కాల్ రికార్డు చేసి వాట్సాప్ గ్రూపుల్లో ఎందుకు వైరల్ చేస్తున్నావాని దబాయించారు. తిరిగి ఇద్దరి మధ్య మరోసారి వాగ్వాదం జరిగింది. చివరకు అసలు నువ్వు బార్ లైసెన్స్ హోల్డర్‌వే కాదు అని అధికారి అంటే...డబ్బుల కోసం మీరు నాకేందుకు ఫోన్ చేశారు అని వ్యాపారి ప్రశ్నించారు. నిన్ను డబ్బులు అడిగినట్లు అధారాలు ఉంటే ఫిర్యాదు చేసుకోవచ్చని అధికారి అనగా...ఉన్నాయని వ్యాపారి బుదలిచ్చాడు. ఆ తర్వాత అధికారి పరోక్షంగా డబ్బులు అడిగనట్లు ఉన్న ఆడియోను కూడా వ్యాపారి సామాజిక మాధ్యమాల్లో, వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేయడం పట్ల పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఎక్సైజ్ అధికారి-బార్ వ్యాపారి అడియో కలకలం రిజల్ట్ ఎటు వైపు మల్లుతుందో అని గుసగుసలు మొదలయ్యాయి. కాగా బుధవారం రాత్రి మండలంలోని వెల్లుల్ల, జగ్గాసాగర్, ఆత్మనగర్, ఆత్మకూర్ గ్రామాల్లో బెల్టు షాపులపై ఎక్సైజ్ ఆధికారులు దాడులు నిర్వహించి మద్యం స్వాధీనం పరుచుకున్నట్లు సమాచారం.

## అభివృద్ధి పనుల నిధుల కోసం గొడవ.. ఇరువర్గాలపై కేసు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద సిసిరోడ్లు నిర్మాణంకు సంబంధించిన నిధుల విషయంలో ఇరువర్గాల మధ్య జరిగిన గొడవతో...వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం...కొండ్రికర్ల గ్రామంలో సిసిరోడ్ల నిర్మాణంకు రూ.15లక్షల నిధులు మంజూరు కాగా గ్రామానికి చెందిన గడ్డం రాజరెడ్డి, మెండే రమేష్‌లు రోడ్ల నిర్మాణం చేపట్టారు. గ్రామంలో రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభించిన సమయంలో సర్పంచ్ మేనల్లుడు శ్రీనివాస్‌కు, వారికి మధ్య గొడవ జరిగింది. దీంతో మెండె రమేష్ అతనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుతో కేసు నమోదు చేయడం జరిగింది. ఇది మనసులో పెట్టుకుని చేసిన పనులకు నిధులు మంజూరు చేయకుండా అడ్డుకుంటున్నాడాని వారు ఇద్దరు అతనిని నిలదీశారు. దీంతో ఇరువురి మధ్య మాటలు పెరిగి గొడవకు దారి తీసింది. దీంతో ఆకుల శ్రీనివాస్ ఆయన కుమారుడు ఆకుల మనోహర్‌లతో గడ్డం రాజరెడ్డి, మెండే రమేష్‌లు దాడులకు పాల్పడ్డారు. దీంతో ఇరువురు చేసిన ఫిర్యాదుల మేరకు..ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## 2,3వ వార్డులలో కేంద్ర ప్రభుత్వ వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని 2,3వ వార్డులలో మున్నూరు కాపు సంఘం భవనంలో కేంద్ర ప్రభుత్వ వికాసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు, అయుష్మాన్ భారత్, పిఎం విశ్వకర్మ యోజన, ముద్ర లోన్, కిసాన్ క్రెడిట్ కార్డు, ఉజ్వల కాంగ్రెస్ సిలిండర్, పలు రకాల పథకాలకు దరఖాస్తులను గురువారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఆర్‌బిఐ బ్యాంక్ ఆధికారి, ఆర్పిలు, అంగన్‌వాడీలు, బిజెపి నాయకులు సుఖేందర్‌గౌడ్, బొడ్ల రమేస్, పుల్ల సౌజన్య, మద్దెల లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల నుండిశ్రీసీతారాముల కళ్యాణానికి తలంబ్రాలు తయారు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని బాలకృష్ణ నగర్‌కాలనీలో మహిళలు భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాలు కోసం వడ్లను చేత్తో వలసి సీతారాముల కళ్యాణ తలంబ్రాల బియ్యం గురువారం తీశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మహిళలందరం గ్రూపుగా కలిసి భద్రాచలం శ్రీసీతారాముల కళ్యాణానికి భక్తిశ్రద్దలతో ఈ సంవత్సరం వడ్లను చేత్తో ఒలిచి తంబ్రాలుగా చేసి ఈనెల 15న భద్రచలంకు పంపనున్నట్లు తెలిపారు.

# మెట్‌పల్లి వార్త



## పండగ పూట దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్



మల్యాల, ప్రభాత వార్త:

సంక్రాంతి పండుగ పూట ప్రజలు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ.... సంక్రాంతి పండుగకు పలువురు తమ ఇళ్ళకు తాళం వేసి ఊరెళ్ళే క్రమంలో పోలీస్‌శాఖ తెలిపిన సూచనలు పాటించాలన్నారు. సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, తమ ఇంటి నుండి తాళం వేసి షాపింగ్ లేదా ఇతర ప్రాంతాలకు వెళ్ళే వారు ఖచ్చితంగా ఇంటి భద్రత కోసం జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటిలో విలువైన ఆభరణాలు, నగదు ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఊరెల్లే వారు సాధ్యమైనంత వరకు ఇంటిలో ఒకరినైనా ఉంచి వెళ్ళాలని, ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్ళే వారు పోలీసులకు తెలియజేస్తే ఆయా ఇంటి పరిసరాల పట్ల పోలీస్ పెట్రోలింగ్ చేయడానికి వీలుంటుందన్నారు. పోలీస్ శాఖ తెలియజేస్తున్న సూచనలను ప్రజలు గమనించి దొంగతనాలు జరగకుండా సహకరించాలన్నారు. అనుమానితుల పట్ల లేదా అత్యవసర సమయంలో 100 నంబర్ కి డయల్ చేయాలని ఈ సందర్భంగా సిఐ బిల్లా కోటేశ్వర్ కోరారు.

## ఇద్దరు లారీ డ్రైవర్ల పై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం బలవంతపూర్ లోని ఓ బియ్యం గోదాం వద్ద గురువారం ఇద్దరు లారీ డ్రైవర్లను లారీ డ్రైవర్ అసోసియేషన్ కు చెందిన మరో ఇద్దరు వ్యక్తులు దుర్భాషలాడి దాడిచేసి వారిపై చెప్పుల దండతో అవమానపరిచినందుకు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్ఐ తీగల అశోక్ తెలిపారు. శ్రీనివాస్, గంగాధర్ అనే డ్రైవర్లు గోదాంకు లారీతో రాగా అసోసియేషన్ కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారంటూ ఆగ్రహంతో వారిపై రఫీ, ఫిరోజ్ ఈ సంఘటనకు పాల్పడినందుకు గాను వీరిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు. కాగా రెండు వర్గాలకు మధ్య జరిగిన ఈ సంఘటన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

## ఉపాధీ హామీ పనుల నివేదికలపై ప్రజా వేదిక

ఓదెల, ప్రభాత వార్త:



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ద్వారా చేసిన పనులపై గ్రామాలలో సామాజిక తనిఖీలు నిర్వహించారు. డిఆర్‌డిఓ పిడి శ్రీధర్ సమక్షంలో వాటి నివేదికలపై గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. 1.4.2022 సంవత్సరం నుండి 31.3.2023 వరకు జరిగిన పనులపై గ్రామాల వారీగా నివేదిక డిఆర్పీలు చదివి వినిపించారు. మండలంలోని 22 గ్రామాల వారీగా జరిగిన ఉపాధి హామీ పనుల వివరాలను క్షుణ్ణంగా తనీఖీల ద్వారా నివేదికలు రాబట్టి అవినీతి నిర్మూలన, ప్రక్షాళన చేపట్టారు. ఈ సందర్భంగా డిఆర్‌డివో పిడి శ్రీధర్ మాట్లాడుతూ...... మహాత్మా గాంధీ జాతీయ ఉపాధీ హామీ పథకం డిమాండ్ ద్వారా గ్రామాలలో పని కల్పనకు ఏర్పడిన పథకమని చేసిన పనులలో ఎక్కడ అవినీతి చోటు చేసుకున్న నాలుగు రకాల తనీఖీలు ద్వారా విషయం బహిర్గతం అవుతుందన్నారు. గతంలో నిర్వహించిన సామాజిక తనిఖీలో అవినీతికి పాల్పడ్డ సిబ్బంది నుండి రికవరీ కొంతమేరకు జరిగిందని, మిగిలిన మొత్తాన్ని కూడా త్వరలో రాబడుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి పంజాల కొమురయ్య, ఎంపిడివో జి. సత్తయ్య, అసిస్టెంట్ విజిలెన్స్ గణేష్, ఎస్ఆర్పి రవి, అంబుడ్స్‌మెన్ శరత్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

# మంగళహారతులతో అయోధ్య రామయ్య అక్షింతల శోభయాత్ర

**-గాంధీచౌక్ లో ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ**

**మంథని-ప్రభాతవార్త**

మంగళహారతులతో అయోధ్య రామయ్య అక్షింతలు బుధవారం మంథని పట్టణంలోని గాంధీచౌక్ ప్రాంతానికి చేరుకున్నాయి. పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం నుండి మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో శ్రీరాముని అక్షింతలను మంగళ వాయిద్యాలతో పట్టణ పురవీధుల గుండా శోభయాత్ర ద్వారా గాంధీ చౌక్ కు తీసుకవచ్చి ఇంటింటికి పంపిణీ చేశారు. గాంధీ చౌక్ తో పాటు పద్మశాలి వీధికి చెందిన వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామనామ స్మరణతో పట్టణంలో శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ ప్రవల్లిక, గాంధీచౌక్ కు చెందిన సభ్యులు కొమురోజు చంద్రమోహన్, పెండ్యాల రాంకుమార్, సిరిపురం రమేష్, గుడిమల్ల కుమార్, ఒల్లాల వెంకన్న, లింగం నారాయణ, కొమురోజు మధూకర్, వేణు, రావర్తి సంతోష్, బండారి రాజేష్, పద్మశాలి వాడకు చెందిన నాయకులు, సభ్యులు పెంటరి రాజు, నాగుల రాజు, పెండెం నరేందర్, గజెల్లి శ్రీనివాస్, కూర కోటేష్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, రాజమౌళి గౌడ్, గర్రెపల్లి వెంకన్న, నరెందర్ రెడ్డి, కనుకుంట్ల స్వామి తో పాటు మహిళలు ఉమాదేవి, విజయ, తిరుమల పలువూరు మహిళలు పాల్గొన్నారు.

# ఖాదీ బోర్డులో జరిగిన అవినీతిపై చర్చకు సిద్ధం

**-మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి ఖాదీబోర్డులో జరిగిన అవినీతిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని, బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ నాయకులు గురువారం పత్రికా విలేకరుల సమావేశంలో సవాల్ విసిరారు. మెట్‌పల్లి మున్సిపల్ కార్మికులు రెండు నెలలుగా జీతాలు లేక సమ్మె నోటీసు ఇచ్చి రాజ్యాంగబద్ధంగా సమ్మె నిర్వహించగా కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు వారి సమ్మెకు మద్దతు తెలుపుతూ వారి సమస్యలు తెలుసుకుని వారి సమస్యలపై కమీషనర్‌ని అడగగా...మెట్‌పల్లి ఖాదీ బోర్డు నుండి రూ.50లక్షల ఇంటి పన్ను రావాల్సి ఉందని వాటికి నోటీసులు కూడా ఇచ్చామని రాగానే జీతాలు చెల్లిస్తామని తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఖాదీ నుండి రావాల్సిన డబ్బులు ఎందుకు వసూలు చేయడం లేదని ఖాదీలో పర్మిషన్ లేకుండా నిర్మించిన షాపులు ఎన్ని వాటి ద్వారా రావాల్సిన ఆదాయం ఎంత... ఈరోజు కార్మికులు రెండు నెలలుగా జీతాలు లేక పండుగ కూడా చేసుకోలేని స్థితిలో ఉన్నారాంటే ఈ దుస్థితికి కారణం ఎవరని ప్రశ్నించారు. ఇలా మున్సిపల్ ఆదాయాన్ని గండి కొడుతున్న ఖాదీ వ్యవహారం మరియు అక్రమ నిర్మాణాలు గురించి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని ఇట్టి అక్రమ నిర్మాణాలు ఖాదీలో జరిగిన అవినీతికి బాధ్యత వహిస్తూ ఖాదీబోర్డు ఛైర్మెన్ కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మర్రిసహదేవ్, యామరాజయ్య, రాజేశ్వర్‌గౌడ్, పిప్పెర రాజేష్, పద్మశాలి సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేసుల సురేంధర్, కాంగ్రెస్ నాయకులు రా ంప్రసాద్, ఎంఎ ముఖీం, జెట్టి లక్ష్మణ్, పొట్ట ప్రేమ్, రాజగోపాల్, గోపిడి, పోతు సత్యనారాయణ, బుర్ర మహేంధర్, రమణ, షేక్ అహ్మద్, పొట్ట రేవంత్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారికి కంటి చూపు లేదని మనోవేదనతో తల్లి ఆత్మహత్య

**-బావుసాయిపేటలో విషాదం**

**కోనరావుపేట, ప్రభాతవార్త:**

పుట్టిన సమయంలోనే పాపకు కంటి చూపు లేదని తీవ్ర మనోవేదనకు గురైనా ఓ తల్లి ఉరేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సయ్యద్ నాజీ(21)అనే వివాహిత ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకోని ఆత్మహత్యకు పాల్పడింది. ఫాజుల్ నగర్‌కు చెందిన నాజీతో బావుసాయిపేట గ్రామానికి చెందిన అస్లాంలకు యేడాదిన్నర క్రితం వివాహం జరిగింది. వీరికి మూడు నెలల క్రితం పాప జన్మించింది. కాగా పాపకు పుట్టిన సమయంలోనే కంటి చూపు లేకపోవడంతో తల్లిదండ్రులు తల్లడిల్లారు. ఇదే విషయమై తల్లి పాపకు కంటి చూపు లేదనే మనో వేదనకు గురికావడంతో పాటు కుటుంబ కలహాలతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకోని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయం తెలుసుకున్న వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ, చందుర్తి సీఐ



కిరణ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకోని ఎలాంటి గోడవలు జరుగకుండా చర్యలు తీసుకున్నారు. తహసీల్దార్ విజయ్‌ప్రకాష్‌రావు శవపంచానమా చేసి, పోస్టు మార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.అంజనేయులు తెలిపారు.

## కేంబ్రిడ్జ్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూర్ మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ స్కూల్‌లో గురువారం విద్యార్థులకు సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని ముందస్తుగా స్కూల్ కరస్పాండెంట్ దుంపటి అంజలి, ప్రిన్సిపాల్ దుంపటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గల పోటీలు, గాలిపటం పోటీలను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యారులకు ముగ్గల పోటీలు, గాలిపటం పోటీలను ఘనంగా నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు రంగురంగుల ముగ్గులు అందంగా వేస్తూ ఒకరినొకరు పోటీపడ్డారు. అనంతరం ఆటపాటలతో విద్యార్థులు నృత్యాలు చేస్తూ కేరింతల మధ్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అంజలి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు గొప్పగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులచే పిండివంటలు, భోగిమంటలు వేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, సరితి, గీత, నర్మద, మౌనిక, సుధా, రుచిత, రోజా, చందన, సువర్ణ, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలం ఇందుర్తి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పా ఠ శా ల లో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఇందులో భాగంగా హరిదాసు, గంగిరెద్దుల వారు, బుడబుక్కాల వారు, పాలపొంగు కడవలతో ఆడపడుచులు, పతంగుల సంబరాలతో బాలురు, ముంగిట ముత్యాల ముగ్గుల గొబ్బెమ్మలతో ముస్తాబు అయింది ఇందుర్తి పాఠశాల. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి రాధ మాట్లాడుతూ.... సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తుగా విద్యార్థులతో వేషధారణ వేయించి సాంప్రదాయకంగా ఆనాటి కాలం నుండి వస్తున్న సాంప్రదాయం ప్రజలను ఎంతగానో ఆనందించే విషయమని, ఈ వేషధారణ తెలంగాణ సాంస్కృతిక ప్రతీకకు నిదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు, విద్యార్థులకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జెట్టి రాధ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్, పెగడపల్లి ఎస్ఐ సతీష్**

**పెగడపల్లి - ప్రభాతవార్త :**

పండగ పూట ప్రజలు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్, పెగడపల్లి ఎస్ఐ సతీష్ కోరారు. పెగడపల్లి పోలీస్ స్టేషన్‌లో గురువారం మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు పలువురు తమ ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లే క్రమంలో పోలీసు శాఖ తెలిపిన సూచనలు పాటించాలని సూచించారు. పండుగకు ప్రజలు అనందోత్సవాలతో జరుపుకోవాలని తమ ఇంటికి తాళం వేసి బట్టల కొనుగోలు కోసం దూర ప్రాంతాలకు, తమ స్వంత ఊళ్లకు వెళ్లే వారు ఇంటి రక్షణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఊళ్లకు వెళ్లే వారు ఇంటిలో ఒకరినైన ఉంచి వెళ్లాలని, ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం అందించినచో ఆయా ఇంటి పరిసరాల పట్ల పోలీస్ పెట్రోలింగ్ చేయాటానికి వీలుంటుందన్నారు. పోలీస్ శాఖ తెలియజేస్తున్న సూచనలు పాటించి దొంగతనాలు జరగకుండా సహకరించాలన్నారు. అనుమానితుల పట్ల, అత్యవసర సమయంలో 100 నంబరుకు డయల్ చేసిచనో పోలీసులు వెంటనే స్పందిస్తారన్నారు. ప్రతి ఒక్కరు దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు పాటించి పోలీసులకు సహకరించాలని సిఐ కోటేశ్వర్, ఎస్ఐ సతీష్ తెలిపారు.

## శబరి యాత్రకు బయలుదేరిని అయ్యప్ప స్వాములు

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గ్రామపంచాయతీ పరిధి ఊషన్నపల్లి గ్రామంలో గురువారము శబరి యాత్రకు 18 మంది అయ్యప్ప స్వాములు బయలుదేరారు. స్వాములు 40 ఒకరోజు కటోర దీక్ష తీసుకొని నియమనిష్టలతో చన్నీల స్నానాలతో ఒక్కపూట భోజనం ఆచరించి ఎన్ని అటుపోట్లు వచ్చిన అధిగమించి నియమ నిష్టలతో ఉండి ఇరుముడి కట్టుకొని బయలుదేరారు. ఆ అయ్యప్పస్వామి సన్నిధానానికి భూతనాథ సదానందం అంటూ తమ కుటుంబాన్ని కాపడుతాడని బంధువులు ఆడ బిడ్డలను మరిచి అడవి బాట పట్టి అయ్యప్ప స్వామి పై భారం వేసి ఆయన సన్నిధానానికి బయలుదేరారు. గురుస్వాములు అనుముల చంద్రయ్య, గోనె సంజీవరెడ్డిలు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలధారణ వేసినవారికి ఆ స్వామి కటాక్షం ఎల్లప్పుడు ఉంటుందని వారు తెలిపారు.

## శ్రీ మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన దేవాలయం

**ఎలిగేడు, ప్రభాతవార్త :**

ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ రోజులలో నిర్వహించే శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు దేవాలయం ముస్తాబయింది. రంగురంగుల విద్యుత్ దీపాలతో దేవాలయం మేర్సీ పోతుంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై శ్రీ మల్లికార్జునస్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## అల్లకట్టు సత్యనారాయణకు అంతర్ రాష్ట్రీయ హిందీ సమ్మాన్ 2024 పురష్కారం

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

పట్టణానికి చెందిన హిందీ ఉపాధ్యాయుడు, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టిఎస్.జిల్లా అధ్యక్షుడు, ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత అల్లకట్టు సత్యనారాయణకు హిందీ భాష అభివృద్ధికై కృషి చేసినందుకు గాను ప్రపంచ హిందీ భాషా దినోత్సవం సందర్భంగా అంతర్ రాష్ట్రీయ హిందీ గౌరవ సమ్మాన్ 2024 పురష్కారం లభించింది.

# పచ్చదనం పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలి

**- నర్సరీని సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో నర్సరీని కరీంనగర్ జిల్లా కలెక్టర్‌పమేలా సత్పతి సందర్శించారు. నర్సరీలో మొక్కలు పెంచే విధానాన్ని పరిశీలించారు.ప్రజలకు ఉపయోగపడేలా విత్తనాలు సేకరించి వంద శాతం జర్మనేషన్ వచ్చేలా నర్సరీలో మొక్కలు పెంచాలని,ప్రైమరీ బెడ్లు సక్రమంగా నిర్వహించాలని పచ్చదనాన్ని పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని జాతీయగ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఎక్కువ పని దినాలు కల్పించాలని లేబర్ బడ్జెట్ ఇంప్రూవ్ చేయాలని కోరారు.అనంతరం మహాత్మానగర్‌లోని ప్రకృతి సంపద వనాన్ని పరిశీలించారు.ఇందులో పెంచుతున్న మొక్కల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయిఅధికారులు,గ్రామ స్థాయి సిబ్బంది అందరు కూడా పచ్చదనం పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీలత రెడ్డి,అడిషనల్ డిఆర్డిఓ సంధ్యారాణి,యంపీడీఓ రవిందర్ రెడ్డి,ఎంపీఓ కిరణ్‌కుమార్,



ఏపీఓ లలిత కుమారి,ఈసీ రాజు టీఏలు హరీష్‌శేఖర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సందర్శన**

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రతి వార్డును ఆయన తిరుగుతూ రోగులకు అందుతున్న సేవల గురించి స్వయంగా ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రజారోగ్యానికి భరోసా కల్పిస్తూ పరిమితిని 10లక్షల వరకు పెంచామని తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడంలో వైద్యులు ముఖ్య పాత్ర పోషించాలని, ఎప్పటికప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించాలని సూచించారు.



# వరద కాలువ హామీ ఉత్తదేనా

**- కొత్త చెరువు వరద వెళ్లేదెలా - ప్రైవేట్ సంస్థలో వరద కాలువ**
**- హైకోర్టు ఆదేశాలతో పూడ్చివేత - మళ్లీ వర్షాకాలం వస్తే వరద నీరు పారేదెల**
**- సంవత్సరాలు గడుస్తున్న పరిష్కారం చూపని అధికారులు**



**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త:** సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు వరద నీరు పారడానికి కాల్వ తవ్వారు. అయినప్పటికీ కూడా భారీ వరదలు వచ్చినప్పుడు సిరిసిల్ల పాత బస్టాండ్ నుంచి శాంతి నగర్ వరకు నీరు భారీగా వచ్చి ఇళ్లలోకి వెళ్తూనే ఉంది. చెరువు పాత కాలువ కబ్జా కావడంతో పక్కనే ఉన్న ఓ ప్రైవేట్ యాజమాని స్థలంలో తాత్కలిక ఒప్పందంతో కాలువని తొడారు. యాజమానికి రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు తాత్కాలికంగా వరద కాలువ నిర్మిస్తున్నామని, సంవత్సరంలోపు పూడ్చి వేస్తామని హామీ పత్రం రాసి ఇచ్చారు. రెండు సంవత్సరాలైనా వరద కాలువ పూడ్చి వేయకపోవడంతో సదరు భూ యాజమాని హైకోర్టును ఆశ్రయించడంతో సంబంధిత శాఖ అధికారులకు హైకోర్టు నుంచి నోటీసులు వచ్చాయి. దీంతో అధికారులు హడావుడిగా బుధవారం రోజు జెసిబిలతో కాల్వను పూడ్చివేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా వచ్చే వర్షాకాలంలో వరద కాలువ నీరు ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి. శాశ్వత కాలువ నిర్మాణం చేపడుతామని గతంలో మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే కెటిఆర్ శాంతి నగర్ వాసులకు హామీ ఇచ్చినా ఇప్పటి వరకు ఆ దిశగా ఎలాంటి పనులు జరగడం లేదు. ఈ చెరువు కింద వందల ఎకరాల ఆయకట్టు ఉందేది. ఇందుకోసం రెవెన్యూ నక్ష ప్రకారం నీళ్లు వెళ్లేవి. కానీ కొంత మంది రియల్టర్లు కాలువను కబ్జా చేసి ప్లాట్లుగా చేసి అమ్మేశారు. దీంతో నీళ్లు వెళ్లడానికి కాలువ లేకపోవడంతో శాంతినగర్ జలమయం అవుతూ బైపాస్ మీదుగా వరద వెళ్తుంది. 60 కోట్లతో కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసినప్పటికీ అప్పటి అధికార పార్టీ నాయకుడు కాంట్రాక్ట్ తనకే కావాలని మోకాలు అడ్డుపెట్టడంతో పనులు ఆగినట్లు సమాచారం. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌ను వివరణ అడగగా, హైకోర్టు నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం కాలువను పూడ్చివేస్తున్నామని, వచ్చే వర్షాకాలంలో అప్పటి పరిస్థితి వరదను మళ్లిస్తామని తెలిపారు.

# టిజియుఎస్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ డైరీ, క్యాలెండర్‌ను మారిగోల్డ్ ఫైవ్ స్టార్ హోటల్ హైదరాబాద్‌లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విఫ్ రామ్‌చందర్‌నాయక్‌లు గురువారం ఆవిష్కరించారు. విద్యారంగ సమస్యలపై మెమోరండం ఇస్తూ సంక్రాంతి సెలవులలో బదిలీలు, ప్రమోషన్ చేయాలని, విద్యారంగాన్ని బలోపేతం చేయాలని అనాటి ప్రభుత్వం అమానుషంగా తీసుకవచ్చిన 317జీఓ వల్ల రాష్ట్రంలో సుమారు 20వేల మంది ఉపాధ్యాయులు నరకయాతన అనుభవిస్తూ స్థానికేతర జిల్లాల్లో సుదూర ప్రాంతాల్లో శాశ్వతంగా గెంటివేయబడ్డారని వీరిని ప్రభుత్వం వెంటనే శాశ్వత ప్రతిపాదికన సొంత జిల్లాలకు రీ ఆలోకేషన్ చేయాలని మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నాయక్, ప్రధాన కార్యదర్శి మోతీలాల్ నాయక్, జిల్లా అధ్యక్షుడు సునావత్‌రాజు, రాష్ట్రనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిషేధిత చైనా మంజాను ఉపయోగిస్తే చర్యలు

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 11, ప్రభాతవార్త:** నిషేధిత చైనా మంజాను ఉపయోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగకు గాలి పటాలతో పాటు పక్షులను ఎగరనిద్దామని, చైనా మంజాతో తెల్తే అనర్థాలపై అందరికి అవగాహక కలిగి ఉండాలని పేర్కొన్నారు. గాలి పటాలు ఎగరడం కోసం వినియోగించే గాంజా పూత పూసిన నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హని చేస్తాయని తెలిపారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ఈ చైనా మాంజాను నిలువ చేసినా, రవాణ చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. చైనా మంజాను ఎవరైనా తయారు చేసిన, విక్రయించినా, రవాణ చేసినట్లు సమాచారం ఉంటే సంబందిత పోలీస్ స్టేషన్‌లకు, డయల్ 100కు పోన్ తెలుపాలని సూచించారు.

## నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలి

**- ఆర్జీ-3 జీఎం**



**రామగిరి-ప్రభాతవార్త:** రామగుండం-3 ఏరియాలోని గనులకు సంబంధించి భద్రత,బొగ్గు ఉత్పత్తి,బొగ్గు రవాణా పై ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్ రావు గురువారం జీఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ గనుల అధికారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు, అలాగే నిర్దేశించిన బొగ్గు రవాణా చేయడానికి అనుగుణంగా తమ వంతు కృషి చేస్తూ,లక్ష్యాలను భద్రతతో సాధించాలని,అందుకు కావలిసిన చర్యలను చేపట్టాలని అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా రెండు నెలలు మాత్రమే సమయము ఉందని,అందరము కలసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవడానికి తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వాలంటీర్లను అభినందించిన విసి మల్లేష్




**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** హిమాచల్ ప్రదేశ్‌లో(నార్కంద)లోని అటల్ బిహారీ వాజ్పేయి పర్వతారోహణ సంస్థలో శిక్షణ శిబిరానికి ఎంపికైన పదిమంది వాలంటీర్లు శిక్షణను పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా వారిని ఉపకులపతి(విసి) ఆచార్య సంకసాల మల్లేష్ అభినందించారు. వాలంటీర్లు ఇంకా ఇలాంటి శిక్షణ శిబిరాలలో పాల్గొని మానసిక, శారీరక దృఢ సంకల్పంతో దేశ సేవలో పాత్రులు కావాలన్నారు. వాలంటీర్లు డిసెంబర్ 30, 2023 నుండి జనవరి 8, 2024 వరకు శిక్షణను పూర్తి చేసుకున్నారని, వీరికి పర్వతారోహన, ఇతర సాహస కార్యక్రమాలలో శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఈ వాలంటర్లు శాతవాహన యూనివర్సిటీలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులని వీరికి మంచి భవిష్యత్ ఉందని, జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఈ మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ వరప్రసాద్ శిక్షణ శిబిరం కంటిన్జెంట్ లీడర్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు విజయ ప్రకాష్, డాక్టర్ తిరుపతి, డి.విజయ్‌కుమార్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణకు రూ.50 కోట్ల నిధులు కేటాయించండి

**రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ,శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల నియోజకవర్గంలోని రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరించేందుకు రూ.50 కోట్ల నిధులు కేటాయించాలని కోరుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి లేఖ రాసారు. జగిత్యాలలో సింగిల్ లైన్ రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరించాలని కోరారు. జగిత్యాలలోని జాతీయ రహదారి 63తో అనుసంధాన రోడ్ల అభివృద్ధి కోసం 2024-25 కేంద్ర రోడ్ల మౌలిక వసతుల నిధులు నుండి కేటాయించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.జాతీయ రహదారి 63కు అనుసంధాన రోడ్లు పొలాస నుండి ధర్మారం,ఆలూరు పంచాయతీ రోడ్లు, లక్ష్మీదేవిపల్లి, జాతీయ రహదారి ఉప్పు మడుగు నుండి ద్యావన్‌పల్లి వరకు రోడ్ల విస్తరణకు రూ.50 కోట్ల నిధులు కేటాయించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు.

# అద్వితలో అంబరాన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని భగత్ నగర్‌లోని అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థులకు పల్లె వాతావరణం సందర్శనలో భాగంగా ఖాదర్ గూడెం గ్రామంలోని ఫామ్ అరవింద సందర్శించడం జరిగింది. గ్రామంలోని పంట పొలాలకు వెళ్లి వ్యవసాయం జరిగే విధానం, ఏ పంటలు ఎలా పండిస్తారో స్వయంగా విద్యార్థులు రైతుల దగ్గరికి వెళ్లి తెలుసుకోవడం జరిగింది. రైతుల యొక్క కృషిని తెలుసుకున్నారు. ఈ వ్యవసాయ క్షేత్రాల సందర్శనను విద్యార్థులు ఆద్యంతం ఆసక్తికరంగా పరిశీలిస్తూ, వారి పాఠ్యాంశాలతో పోల్చుకున్నారు. అనంతరం విద్యార్థులు సంక్రాంతి వేడుకల్లో భాగంగా సంప్రదాయ దుస్తులను, ముగ్గులతో అలంకరించి భోగి మంటలు కాల్చారు. విద్యార్థులు సంక్రాంతి లక్ష్మికి స్వయంగా పరమాన్నాన్ని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సొగాని అనుదీప్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సిలబస్‌తో పాటు సిలబస్‌లోని వివిధ అంశాలను గ్రామీణ వాతావరణం, వ్యవసాయం జరిగే విధానం, రైతులు పంటలను పండించి అన్నదాతలుగా ఈ దేశానికి ఆహారాన్ని ఎలా అందిస్తున్నారో చిన్నారులు ప్రత్యక్షంగా తెలుసుకునేలా, వారికి ప్రత్యక్ష అనుభూతులు కలిగేలా చేయడం, ఈ అనుభవాలను వారి సిలబస్‌లోని పాఠ్యాంశాలతో పోల్చుకునేలా అవగాహన కలిగించడం జరిగింది. అలాగే మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబించేలా తెలుగు ప్రజలు గొప్పగా జరుపుకునే సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత విశేషాలను చిన్నారులు తెలుసుకొని స్వయంగా వేడుకల్లో పాల్గొనేలా చేయడం ద్వారా వారిలో సాంస్కృతిక అనుభవాలు పెంపొందించేలా చేయడంలో అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ తివారి, ఉపాధ్యాయ బృందం, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ఆఫ్ జెనెక్స్ట్‌లో, మంకమ్మతోటలోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్‌లో, రేకుర్తిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్స్ట్‌లో అట్టహాసంగా పల్లె వాతావరణం ఉట్టిపడేవిధంగా ఏర్పాటుచేసినటువంటి అల్ఫోర్స్ మకరసంక్రాంతి సంబరాలకు, ముగ్గుల పోటీల నిర్వహణకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి విచ్చేసారు. వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి గోరే మాత విగ్రహానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ రైతుల శ్రేయస్సు సూచిస్తుందని, సకల సాంప్రదాయాలకు నిలయంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక, వివిధ పండుగలను తెలుపబడే కార్యక్రమాలను విశేషంగా చేపడుతున్నామని తెలుపుతూ పాఠశాలల్లో ప్రతి పర్వదినాన్ని పురస్కరించుకొని విశేషంగా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టుతున్నామని చెప్పారు. అందులో భాగంగానే నేడు పాఠశాలలో వివిధ రంగుల దుస్తుల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు చాలా ఆకర్షించాయి. ప్రత్యేకంగా విద్యార్థులు చేపట్టిన నాటకం ఆలోచింపచేసింది. అదేవిధంగా సంక్రాంతికి చిహ్నంగా నిలిచే ముగ్గుల పోటీలను చాలా ఆకర్షనీయంగా నిర్వహించారు. సృజనాత్మకంగా ముగ్గులు వేసిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. సుమారు 100 మంది మహిళలు వారి సృజనాత్మకతను ముగ్గుల రూపంలో ప్రదర్శించి పండుగ వైభవాన్ని, ముగ్గు విశిష్టతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు వివిధ రంగురంగుల, సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగల వాతావర్ణాన్ని రెట్టింపు చేశారు. పల్లె వాతావరణం కన్నులకు కట్టేవిధంగా ఏర్పాటు చేసినటువంటి పొలం, పిండి వంటల తయారీ, నారు వేయడం, గంగిరెద్దుల ఆటలు, బసవన్న చేష్టలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలు




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాల, లిటిల్ జీనియస్ పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబురాలలో భాగంగా విద్యార్థుల మాతృమూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. దాన ధర్మలకు, ఇంటి ముందు వేసే ముగ్గులకు ఉన్న సంబందాన్ని తెలపాలనే ఉద్దేశంతో పారమిత పాఠశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు, బొమ్మల కొలువు, భోగి మంటలు, సంక్రాంతి పిండి వంటకాలతో కూడిన వివిధ స్టాల్స్ నిర్వహించి సంక్రాంతి పిండి వంటకాలలో దాగి ఉన్న ఆరోగ్యపరమైన రహస్యాలను విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు బహుమతులు అందజేశారు. పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు పోటీలలో పాల్గొన్న మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విద్యార్థులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, వియుఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన డాటా ఎంట్రీలో నిబంధనలు పాటించరా ?

**డాటా ఎంట్రీకి ప్రైవేట్ వ్యక్తులను నియమించినది ఎవరు ?**

**తప్పులు దొర్లితే బాధ్యులు ఎవరు ? ఇష్టారాజ్యంగా వ్యవహారణ**

**మండల వ్యాప్తంగా ఈ పంచాయితీ ఆపరేటర్లను ఉపయోగించుకోలేదట**



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆరు గ్యారంటీల హామీల అమల్లో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ధరఖాస్తులు గ్రామాల వారిగా వారం రోజుల పాటు నిబంధనల మేరకు తీసుకున్న విషయం తెలిసిందే. అధికారులు రెండు మూడు టీంలుగా ఏర్పడి ధరఖాస్తులు తీసుకున్నారు. ఇక్కడి వరకు అంతా బాగానే జరిగింది. కానీ డాటా ఎంట్రీ వచ్చే సరికి నిబంధనలకు తూట్లు పొడిచారు. మండలంలో సుమారుగా ప్రజా పాలన ధరఖాస్తులు 14వేల వరకు వచ్చినట్లు అనాధికారంగా తెలిసింది. ఇట్టి ధరఖాస్తులు ఆన్లైన్ చేయటానికి గాను తహశీల్దార్ కార్యాలయం నుండి, మండల పరిషత్ కార్యాలయం నుండి కొంత మందిని నియమించినట్లు, అందులో తహశీల్దార్ కార్యాలయ ఉద్యోగులకు తగు శిక్షణ అందించి డాటా ఎంట్రీ చేయిస్తున్నారు. అయితే బుధవారం రోజున సోషల్ మీడియా వాట్సప్‌లో ప్రైవేట్ వ్యక్తుల చేత చిగురుమామిడి గ్రామ పంచాయితీలో ప్రజాపాలన ధరఖాస్తుల డాటా ఎంట్రీ చేస్తున్న ఫోటోలు స్టాటస్‌లో దర్శనమివ్వాయని కొంత మంది స్థానికులు ప్రభాతవార్త దృష్టికి తీసుకువచ్చారు. ప్రైవేట్ వ్యక్తులకు ఎటువంటి శిక్షణ లేకుండా, యూజర్ నేమ్, పాస్‌వర్డులు ఎవరు ఇచ్చారని, వారి చేతుల్లో ఏవైనా తప్పులు దొర్లితే బాధ్యులు ఎవరని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. నిన్నటికి నిన్న ఓ ప్రాంతంలో ప్రజాపాలన ధరఖాస్తులు రోడ్డు మీద దర్శనం ఇచ్చిన విషయం మరవకముందే ఈ రోజు చిగురుమామిడిలో ఇలా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో అప్పగించడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఇట్టి విషయంపై సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహశీల్దార్ గార్లను ప్రభాతవార్త వివరణ కోరగా నిబంధనల మేరకే డాటా ఎంట్రీ జరుగుతున్నట్లు తహశీల్దార్ తెలుపగా, ఎంపిడీఓ మాత్రం ఫోన్ చేస్తే స్పందించలేదు. ఇట్టి డాటా ఎంట్రీ కోసం మండల వ్యాప్తంగా ఈ పంచాయితీ ఆపరేటర్లు ఉండగా వారిని ఉపయోగించుకోక పోవడం గమనార్హం. ప్రభుత్వ సంక్షేమ ఫలాల ప్రచార ఆర్బాటంలో ఉన్న శ్రద్ధ అమలు పరిచేటప్పుడు పాటించకపోవడం శోచనీయం.



ప్రైవేట్ వ్యక్తుల చేత డాటా ఎంట్రీ ఎలా చేయిస్తారు ప్రజాపాలన ధరఖాస్తులు ప్రైవేట్ వ్యక్తుల చేతికి ఎలా ఇస్తారని, యూజర్ నేమ్, పాస్‌వర్డులు ఎవరు ఇస్తారని, అధికారుల పర్యవేక్షణ కరువైందని, తప్పులు దొర్లితే బాధ్యత ఎవరు వహిస్తారని, డాటా ఎంట్రీ చేస్తున్న ప్రైవేట్ వ్యక్తుల ఫోటోలు సోషల్ మీడియాలో ఎలా వస్తాయని రేకొండ గ్రామస్తులు దుడ్డెల లక్ష్మీనారాయణ అధికారులను ప్రశ్నిస్తున్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా పోంగల్ ప్లే



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ముందస్తూ సంక్రాంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన పోంగల్ ప్లే కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ప్రారంభానికి ముందు వారు పలువురు భారతీయ క్రీడాకారుల గుర్చి గుర్తుచేస్తూ కొనియాడారు. వారు భారతదేశంలో నూతన శకానికి నాంది పలకరాని చెప్పారు. ప్రతి ఒక్కరు వారి ఆటశైలి నుండి స్ఫూర్తి తీసుకొని ఘనవిజయాలవైపు పయనించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలతో విద్యార్థులకు చాలా లాభాలు జరుగుతాయని, ప్రత్యేకంగా దృఢ సంకల్పంతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించవచ్చునని అన్నారు. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ప్రతి క్రీడలో పాల్గొని విజయం వైపు అడుగులు వేయాలని వారు చెప్పారు. అతి చిన్న వయస్సులోనే అద్భుతాలు సృష్టిస్తున్న పలు క్రీడాకారుల నుండి ఉత్సాహాన్ని పొంది వివిధ దశల్లో పాల్గొనాలని తెలుపుతూ విద్యార్థులకు ఒత్తిడి నుండి ఉపశమనం కల్గించడానికై, ఉత్సాహాన్ని నింపడానికై నేడు పాఠశాలలో వివిధ క్రీడ పోటీలను నిర్వహించడం జరిగిందని చెప్పారు. విద్యార్థులకు ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, ఖో-ఖో, చెస్, క్యారమ్స్, షటిల్, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్ పోటీలను నిర్వహించడం జరిగిందని చెప్పారు. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు త్వరలో నిర్వహించబోయే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులను ప్రధానం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోరా జాన్సన్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నెలకొన్నాయి. గురువారం కోరా జాన్సన్ విద్యార్థులు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులకి భోగిపండ్లు పోసి, విద్యార్థులు వివిధ రకాల రంగవల్లులు వేసారు. విద్యార్థులు గాలి పటాలు ఎగురవేశారు. అనంతరం పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోష్ రెడ్డిలు సంక్రాంతి సంబరాలు ఆరంభించారు. ముందుగా భోగిమంటలు వెలిగించి చిన్నారుల రంగవల్లులను వీక్షించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఇందులో భాగంగా డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగా వాతావరణం మా కోరా జాన్సన్‌లో ముందుగానే నెలకొందని, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా రంగవల్లులు తీర్చిదిద్దారు. పాఠశాల ప్రాంగణాన్ని అందంగా తీర్చిదిద్దారని చిన్నారులకి పెద్దవారు సంక్రాంతి భోగి రోజున భోగిపళ్ళు పోసి దిష్టి తీసివేస్తారని, కొత్త పంటలు వచ్చాక అమ్మవారికి నైవేద్య సమర్పిస్తారని విద్యార్థులు హరిదాసు వేషధారణలో అలరించారు. ఆవు పేడతో గొబ్బెమ్మలు చేసి రంగవల్లు రంగవల్లులు అందంగా అలంకరించారని పేర్కొన్నారు. ప్రతి పండుగని విద్యార్థులు తల్లిదండ్రులు సమక్షంలో జరుపుకోవడంలో కోరాజా జాన్సన్ ఎల్లప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. ఇలాంటి సంబరాలు విద్యార్థుల్లో సంతోషాన్ని నింపు తుందని విద్యార్థులు ఆటపాటల్లో పాల్గొని ఎంతో సంతోషంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.



# హిందూ దేవుళ్లను, దైవభక్తిని అమితంగా ఇష్టపడే వ్యక్తిని

**యాధృచ్ఛికంగా జరిగిన సంఘటనను వక్రీకరించడం భావ్యం కాదు**

**- అనుకోకుండా జరిగిన తప్పిదానికి శ్రీరాముని క్షమాపణలు కోరుతున్నా**

**- మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య**



*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శ్రీరామ ఆలయ కమిటీ సభ్యులు, అఖిల పక్ష నాయకులు శ్రీరాముని ఆలయం ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య మాట్లాడుతూ శ్రీరామ అయోధ్య పూజిత అక్షింతల ఊరేగింపు కార్యక్రమంలో శ్రీరామ అక్షింతలకు అవమానం జరిగిందని కొంత మంది చేస్తున్న ఆరోపణలు నా రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేక వేస్తున్న అబాండాలని అన్నారు. యాదృచ్ఛికంగా జరిగిన సంఘటనను వక్రీకరించడం భావ్యం కాదని పేర్కొన్నారు. హిందూ దేవుళ్లను, దైవ భక్తిని అమితంగా ఇష్టపడే వ్యక్తినని తెలిపారు. ప్రతి దైవ్య కార్యక్రమంలో నావంతు పాత్ర ఉంటుందని తెలిపారు. అనుకోకుండా నా వల్ల ఏమైనా పొరపాటు జరిగితే శ్రీరాముని క్షమాపణలు కోరుతున్నానని అన్నారు. అలాగే రామాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 9న మంగళవారం రోజున తంగళ్ళపల్లిలో జరిగిన గడప గడపకు అయోధ్య రామ అక్షింతల వితరణ కార్యక్రమంలో అంతయ్య కీలక పాత్ర పోషించారని అన్నారు. పార్టీలకు అతీతంగా శోభయాత్రను నిర్వహించామని అన్నారు. అనుకోకుండా జరిగిన తప్పిదానికి అంతయ్య శ్రీరాముని క్షమాపణలు కోరుకున్నారని, ఇది హిందూ బంధువులు గమనించాలని అన్నారు. ఈ నెల 22న జరిగే బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో జరిగే మహా అన్నదానానికి అంతయ్య తనవంతు కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. అంతయ్యకు ఎప్పటి నుంచో హిందువుల మనోభావాలపై ప్రేమ ఉందని, అలాంటి వ్యక్తి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయ ఆలయ కమిటీ అధ్యక్షుడు సుద్దాల శ్రీనివాస్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గజబింకార్ సంతోష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజన్న, కాంగ్రెస్ నాయకులు మచ్చ శ్రీనివాస్, సుద్దాల కరుణాకర్, రాపల్లి ఆనందం, బండి పరుశ రాములు, మహేందర్, ఎల్లయ్య, సామల రమేష్, అఖిల్, కోడం సుధాకర్, వార్డు సభ్యుడు చరణ్, కందుకూరి రామా గౌడ్, నులుగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పి సర్వసభ్య సమావేశం వాయిదా

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

జనవరి 11న గురువారం నిర్వహించాల్సిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేనందున వాయిదా వేసినట్లు జడ్పి సిఈవో శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 11న ఉదయం 10.30గంటలకు నిర్వహించాల్సిన జడ్పి సర్వసభ్య సమావేశం కోరం లేనందున నిర్వహించబడలేదని జడ్పి సిఈవో శ్రీనివాస్ తెలిపారు.

## ఇందిరమ్మ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*



తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో సిఎస్‌పి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో రిజిస్టర్ చేసుకున్న కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో భవన నిర్మాణ కార్మికులకు 50వరకు ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

# మహనీయులు వడ్డె ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



మహనీయులు వడ్డె ఓబన్న జీవితం మనకు స్ఫూర్తిదాయకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించని వడ్డె ఓబన్న 217వ జయంతి వేడుకలలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం అదనపు కలెక్టర్లు వడ్డె ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా వడ్డె ఓబన్న నిర్వహించి పాత్ర, ఆయన జీవిత చరిత్రను జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి చదివి వినిపించారు. మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం వల్ల వారు అందించే విలువలు మనందరికీ మెరుగైన సమాజ నిర్మాణానికి దోహద పడుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి జె.రంగారెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, వడ్డెర సంఘం జిల్లా వైస్ చైర్మన్ కుంట పోశెట్టి, జిల్లా కార్యదర్శి వొల్లెపు బాలకృష్ణ, పట్టణ ప్రెసిఎంట్ కొట్టె సమ్మయ్య, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ బిసి సంఘ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## కస్తూర్బాలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

*ముత్తారం, ప్రభాతవార్త.*

ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి పర్వదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు కళాశాల ఆవరణను రంగు రంగుల రంగవల్లులతో నింపి, ఆకర్షణగా నిలిపారు. అంతేగాకుండా విద్యార్థినీలు గాలి పటాల తయారీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రత్యేకాధికారిణి కమల బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కుమారి, సునీత, మల్లేశ్వరీ, ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఇగ్నైట్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన

**రామగుండం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*




తెలంగాణ సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాలల, కళాశాలల రాష్ట్ర స్థాయి ఇగ్నైట్ పోటీల్లో రామగుండం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాటల పోటీల్లో సీనియర్ విభాగంలో అక్షయ గ్రూప్, జూనియర్ విభాగంలో నక్షత్ర గ్రూప్ ప్రథమ స్థానం సాధించారు. హిందీ డిబేట్‌లో అస్మిత ద్వితీయ స్థానం సాధించింది. అంతేగాకుండా రాష్ట్ర స్థాయి యూత్ పార్లమెంట్‌లో కరీంనగర్ రీజియన్ తరుపున స్పీకర్‌గా శైలజకు 27500 రూపాయల నగదు, జ్ఞాపిక అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని లయన్స్ క్లబ్ ఉమెన్స్ గోదావరిఖని వారి ఆధ్వర్యంలో మెమోంటోలు అందజేసి, శాలువాతో సత్కరించి అభినందించారు. రాష్ట్ర స్థాయిలో వీరికి గుర్తింపు రావడం కోసం చక్కగా తీర్చిదిద్దిన పెద్దపల్లి జిల్లా సమన్వయ అధికారి, కళాశాల ప్రిన్సిపాల ఎం.మంజూలను, కళాశాల సంగీతం టీచర్ శ్రీనిజను, హిందీ టీచర్స్ సలేహ, శ్యామలను, యూత్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ పల్లినేని స్వప్నను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉమెన్స్ అధ్యక్షురాలు బాలసాని పద్మ, ప్రధాన కార్యదర్శి ఏలేశ్వరం శ్రీలత, ట్రెజరర్ కంకణాల శ్రీదేవి, లయన్స్ క్లబ్ చైర్మన్ ఏలేశ్వరం చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి బాలసాని స్వామి, సీని హిరోల అభిమాన సంఘం చైర్మన్ గుండేటి రాజేష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తోట స్వప్నతోపాటు తదితరులున్నారు.

## ఎఐటియుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా ఎడవెల్లి రాజిరెడ్డి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

జిడికె ఓసిపి 5 ఎఐటియుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా ఎఐటియుసి అగ్రనాయకత్వం ఎడవెల్లి రాజిరెడ్డిని నియమించింది. ఈ సందర్భంగా తనను నియమించేందుకు సహకరించిన అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, నాయకులు మడ్డి ఎల్లయ్య, వైవి రావు, ఆరెల్లి పోషం, ఎం.మహేష్, ప్రభుదాస్‌లకు ఎడవెల్లి రాజిరెడ్డి కృతజ్ఞ ఒతలు తెలిపారు.


## కబడ్డీ క్రీడాకారులకు డ్రెస్ కోడ్‌లను అందజేసిన మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*



గజ్వేల్‌లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ బాల, బాలికల టోర్నమెంట్ పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న జిల్లా కబడ్డీ క్రీడాకారులకు మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య డ్రెస్ కోడ్‌లను అందజేశారు. ఈ మేరకు క్రీడాకారులకు డ్రెస్ కోడ్‌లను కొనిచ్చిన కోడి అంతయ్యను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా అంతయ్య రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్జీ అసోసియేషన్ అధ్యక్షులు జిందం చక్రపాణి, ఉపాధ్యక్షులు బొడ్డు రాములు, సెక్రటరీ తిరుపతి, పత్తిపాక సురేష్, జిల్లా జాయింట్ సెక్రటరీ ముస్తాఫా, సిరిసిల్ల మండల అధ్యక్షులు బొడ్డు నారాయణ, జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శి దేవత ప్రభాకర్, రిఫరీ బోర్డు చైర్మన జోగినిపల్లి రవీందర్ రావు, కబడ్డీ కన్వీనర్ శ్రీనివాస్ తదితరులున్నారు.

## ముందస్తుగా సంక్రాంతి సంబురాలు



*ముస్తాబాద్, ప్రభాతవార్త.*

ముస్తాబాద్‌లోని రాఘవేంద్ర పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి పర్వదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, ఉపాధ్యాయులు రంగు రంగుల రంగవల్లులను పాఠశాల ఆవరణలో వేశారు. అదేవిధంగా సంక్రాంతి పర్వదిన విశిష్టతను పాఠశాల కరస్పాండెంట్ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా బోగిమంటలను ఏర్పాటు చేశారు. చిన్నారి విద్యార్థులు పలు వేషాధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మంజూల, పద్మ, అపర్ణ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సరిత, భాను ప్రసాద్ తదితరులున్నారు.

## జనవరి 12 నుంచి 17 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ నెల 12 నుంచి 17 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించడం జరిగిందని, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యాజమాన్యం, ప్రభుత్వం ప్రకటించిన విధంగా తమ పాఠశాలల్లో విధిగా సెలవులు పాటించాలని జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించిన, సంక్రాంతి సెలవులలో ఏదేని పాఠశాల నడిపిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లయితే ఉపాధ్యాయులను పాఠశాలకు రమ్మని ఒత్తిడి చేసినట్లయితే పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొని, పాఠశాలలపై తగు చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు.

## రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైభవోపేతంగా చండీయాగం

- కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
- భారీగా తరలి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని గాంధీ నగర్‌లోని రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌తోపాటు వారి సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్ వారి కుటుంబ సమేతంగా క్యాంప్ కార్యాలయంలో చండీ యాగాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు ప్రజలు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానని, రామగుండం నియోజక వర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. తనపై ప్రజలు చూపిస్తున్న ఆదార అభిమానాలను మరువలేనని అన్నారు. నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## విజయవంతమైన ఉచిత నేత్ర వైద్య శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పెద్దపల్లి జెండా చౌరస్తా వద్ద ఉన్న అమర్ చంద్ కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం అయినట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు తెలిపారు. రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించిన ఈ నేత్ర వైద్య శిబిరంలో 100 మంది హాజరై కంటిలో శుక్లాలు ఉండి, కంటి చూపు మందగించిన 35 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించగా, అందులో 30 మందిని బస్సులో రేకుర్తి ఆసుపత్రికి తరలించి, ఉచితంగా కాటరక్ట్ ఆపరేషన్స్ చేసి ఈ నెల 13న వారిని ఇంటికి పంపనున్నట్లు తెలిపారు. వీరితోపాటు సహాయకులకు ఉచిత భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ క్యాంప్‌లో రేకుర్తి ఆసుపత్రి సిబ్బంది ప్రభాకర్, సీనియర్ నేత్ర వైద్యులు లయన్ డాక్టర్ బషీర్, లయన్స్ క్లబ్ పెద్దపల్లి అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు లయన్ మీసాల సత్యనారాయణ, క్లబ్ సభ్యులు లయన్ కె.మహేందర్ రావు, లయన్ పంపాటి శ్రీకాంత్, లయన్ విజిత్ రావు, లయన్ బరిగెల ప్రభాకర్, లయన్ ఈ.నీలయ్య, లయన్ కటుకోజ్వల సంతోష్ కుమార్, లయన్ ఎర్రం శ్రీనివాస్ తదితరులున్నారు.



## మొక్కు చెల్లించుకున్న కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య

- నాలుగు రోజుల పాదయాత్ర చేసి వేములవాడకు చేరుకున్న ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు
- తలనీలాల సమర్పించి, రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విజయం సాధిస్తే పాదయాత్రగా వేములవాడకు వచ్చి రాజన్నను దర్శించుకుంటానని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య గతంలో మొక్కుకున్నారు. మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు 5వ సారి ఘన విజయం సాధించగా, మొక్కు ప్రకారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్‌లోని అతని నివాసం నుంచి ఈ నెల 8వ తేదీ సోమవారం పాదయాత్రగా బయలుదేరారు. నాలుగు రోజుల పాదయాత్ర అనంతరం ఆయన వేములవాడ రాజన్న క్షేత్రానికి చేరుకున్నారు. అడుగడుగునా అతని పాదయాత్రకు కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. రాజన్న క్షేత్రం చేరిన మద్దెల రాజయ్య గురువారం ప్రత్యేక స్నానాలు ఆచరించి,



తలనీలాలు సమర్పించి, స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజక వర్గం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నాయకత్వంలో అభివృద్ధి పథంలో ఈసారి కూడా దూసుకుపోతుందని ఆయన ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆయన స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల సంబురాలు

- ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలపై పోరాటాలతోపాటు వారిలోని కళ వెలికి తీయటం హర్షణీయం: ఎస్ఐ శేఖర్

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండుగను ఉద్దేశించి ముగ్గుల పోటీలను గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు మల్లారపు అరుణ్ కుమార్, ఎర్రవెల్లి నాగరాజు హాజరయ్యారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుగా ఆట పాటల్లో, కళా నైపుణ్యాలను ముందుండాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలపై పోరాటాలతోపాటు వారిలోని కళ వెలికి



తీయటం హర్షణీయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గంతుల మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ జ్ఞాన చారి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్, గుండెల్లి కల్యాణ్ కుమార్, నాయకులు కొప్పు ఆదిత్య, పినకాశి నాగరాజు, విద్యార్థులు, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## సిఎంఆర్ రైస్ డెలివరీ జనవరి 31లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఖరీఫ్ 2022-23కి గాను బాకీ ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీని జనవరి 31లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో ఖరీఫ్ 2022-23 సిఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్షించారు. సిఎంఆర్ రైస్ డెలివరీ జనవరి 31లోగా పూర్తి చేయాలని, గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సిఎంఆర్ రైస్ డెలివరీలో జాప్యం చేస్తున్న రైస్ మిల్లర్లపై అదనపు కలెక్టర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, మిల్లర్లు సమయంలోగా బియ్యాన్ని అప్పగించకపోతే వారి వద్ద ఉన్న ధాన్యాన్ని సక్రమంగా మిల్లింగ్ చేసిన రైస్ మిల్లులకు బదిలీ చేసి, జాప్యం చేసి మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, డిటిసిఎస్, రైస్ మిల్లర్లు తదితరులున్నారు.

## అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి పడి పూజ మహోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలో అయ్యప్ప స్వామి పడి పూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. బుధవారం రాత్రి పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు. గురుస్వామి తగరపు చంద్రమౌళి ఆధ్వర్యంలో మెట్ల పూజ కార్యక్రమం చేపట్టారు. శివాలయం అయ్యగారు పండితుడు శేఖర్ నేతృత్వంలో పడిపూజ కార్యక్రమం సంబురంగా నిర్వహించారు. హరిహర పుత్రుని విగ్రహ ప్రతిమను అందంగా రూపొందించారు. హరిహర స్వామి నామస్మరణతో మారుమోగింది. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం, స్వామివారి ఆట పాటలకు ప్రత్యేక కచేరి ఏర్పాటు చేశారు. నిత్య పాటలతో భక్తి పారవశ్యం పొంగిపొర్లింది. అనంతరం గురుస్వామి చంద్రమౌళి పద్దెనిమిదోసారి దీక్ష తీసుకున్న సందర్భంగా అయ్యప్ప స్వాములను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## గుర్తింపు సంఘం సేఫ్టీ, వర్క్ కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో గురువారం ఎఐటియుసి యూనియన్ తరుపున నూతనంగా ఏర్పడిన సేఫ్టీ కమిటీ, వర్క్స్ కమిటీ మెంబర్స్‌ను వర్క్‌షాప్ హెచ్‌ఓడికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు పరిచయం చేశారు. ఈ సందర్భంగా కార్మికుల సంక్షేమం కోసం, సౌకర్యాల కల్పన కోసం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో గుర్తింపు ఎఐటియుసి మైన్స్, సేఫ్టీ, వర్క్స్ కమిటీలు వేయడం జరుగుతుందని, వీరితో యాజమాన్యం సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్ రెడ్డి, వర్క్‌షాప్ ఎఐటియుసి కార్యదర్శి బలుసు రవి, ఎల్.రాజకిషోర్, దొంత సాయన్న, సిహెచ్.చంద్రమోహన్ తదితరులున్నారు.



## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఎఒ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ ఆకస్మికంగా తనికి చేశారు. ఈ సందర్భంగా ఈ పోస్ గ్రాండ్ స్టాక్ బస్తాలను పరిశీలించారు. వారానికి పది ఎరువుల డీలర్ ఔట్‌లెట్స్ ఇన్‌స్పెక్ట్ చేసి యాప్‌లో స్టాక్‌ఎంట్రీ చేశామని వివరించారు. నాసిరకం మందులను రైతుకు క్రయ విక్రయాలు జరిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన చొక్కల్ల మల్లయ్య ఇటీవల మరణించగా రెండవ వార్డు సభ్యులు ఆకుల సురేష్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా 25 కిలోల బియ్యాన్ని కుటుంబానికి అందజేశారు. వారి కుటుంబం నిరుపేద కావడంతో మరికొందరూ దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.

## లేబర్ సంఘం అధ్యక్షుడిగా కోలపూరి కార్తిక్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర లేబర్ సంఘం ఎన్నికలు సభ్యులందరి తీర్మానంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కోలాపూరి కార్తిక్, ఉపాధ్యక్షులు చిర్ర మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కొలాపూరి సాగర్, కోశాధికారిగా బత్తుల హరీష్, ప్రచార కార్యదర్శిగా గజ్జల రాములు, సంయుక్త కార్యదర్శి పెరుమాండ్ల గోపాల్, గౌరవ అధ్యక్షులుగా బత్తుల లక్ష్మీనారాయణ, వెల్మ రఘుపతిరెడ్డి, ముద్దం కుమార్, లింగాల నందు, కో శ్రీనివాస్, బత్తుల వెంకటయ్య, దాసరి స్వామి, తాండ్ర ఆశయ్య, సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఎలక్ట్రిషన్ సంఘం అధ్యక్షునిగా చింతల తాడెం శంకర్

చొప్పదండి ప్రభాతవార్త:



మండల ఎలక్ట్రిషన్ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలశాఖ అధ్యక్షునిగా చింతల తాడెం శంకర్, ఉపాధ్యక్షునిగా మల్యాల నారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఎలిగేటి వెంకటేశం, కోశాధికారిగా మహ్మద్ అక్బర్, శనిగరపు సాగర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గుండేటి శ్రీనివాస్, తాటిపెల్లి సతీష్, చిల్ల శ్రీనివాస్, పిట్టల అంజి, మహ్మద్ షారుక్, గాలిపెల్లి శ్రావణ్, దాసరి శ్రీదర్,తదితరులు పాల్గొన్నారు.

## గీతా విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త: పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు రంగు రంగుల ముగ్గులతో ముత్యాల ముగ్గులు వేసి గొబ్బెమ్మలను పెట్టి గాలి పటాలను ఎగురవేసి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రం ఆనందరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన సద్వినియోగం చేసుకోవాలి

– బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన సద్వినియోగం చేసుకోవాలని బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ చేతివృత్తులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, రజక, రాతిపని, ఆభరణాలు, చెప్పులు కుట్టెపని, దర్జీ, నాయి తదితర పనులు చేసే వృత్తి నిపుణులు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం క్రింద లక్ష నుండి మూడ లక్షల వరకు రుణ సహాయం అందుకోవాలని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు. చొప్పదండి పట్టణంలో కర్ర ఇనుము పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు చేసిన విశ్వకర్మ యోజన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులంతో కుల సర్టిఫికెట్‌తో సంబంధం లేకుండా పై వృత్తి పనులు నిర్వహించే వారందరికి ప్రతి కుటుంబం నుండి ఒక్కొక్కరికి సహాయం అందించి ఆదుకోవడానికి మోడి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఇందుకోసం జిల్లా కేంద్రంలో శిక్షణ నిర్వహించి రోజుకు 500 స్టైఫండ్ , 15000 విలువ చేసే టూల్‌కిట్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సిఎస్‌సి కేంద్రాల్లో దరాఖాస్తు చేసి వివరాలు అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కుల సభ్యులు తాడూరి వెంకటచారి, చిలుకునూరి రామస్వామి, తాడూరి ప్రవీణ్, గోవులకొండ ప్రదీప్, తాడూరి మహేష్, చిలుకునూరి రమేష్, రాగి శ్రీనివాస్, లివిన్, రామకృష్ణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రభుత్వం విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పట్ల చొరవ చూపాలి

-డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు వైద్యుల రాజిరెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:



డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రూపొందించిన 2024 క్యాలెండర్‌ను స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చొప్పదండిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించిన కారణంగా పాఠశాల విద్యా వ్యవస్థ కుంటుపడిందని నూతన ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల వాటి పరిష్కారం పట్ల తగు చొరవ చూపాలని కోరారు. టెట్ కారణంగా ఎస్.జి.టి. తత్సమాన క్యాడర్ ఉపాధ్యాయుల పదోన్నతులు నిలిచిపోయాయని టెట్ అర్హత 2010 లో కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చినందున 2010కి ముందు నియామకం అయిన ఉపాధ్యాయులందరికి టెట్‌తో నిమిత్తం లేకుండా పదోన్నతులు కల్పించాలని తెలిపారు. అలాగే మిగిలిన ఎస్.జి.టి. క్యాడర్ బదిలీలతోపాటు రిలీవ్ కాని స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ ఉపాధ్యాయులను వారికి కేటాయించిన పాఠశాలలో జాయిన్ అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సముద్రాల అంజయ్య, మండల అధ్యక్షులు జి. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రాజు, ఉపాధ్యాక్షులు యం. శ్రీనివాస్, ఆడిట్ కమిటి కన్వీనర్ జి. వెంకటస్వామి, రబియా బాసిరి, జలీల్, పుష్పలత, శారద, నాగభూషణం, సమత, క్రిష్ణ, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం చిత్రలేఖనం పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జవహర్ నవోదయ విద్యాలయసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పచ్చదనం పరిశుభ్రత, స్వచ్ఛ భారత్‌లు ప్రధానాంశముగా పోటీలను నిర్వహించారు. ఈ పోటీల విజేతల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి జవహర్ నవోదయ ఇంచార్జి రాయుడు, ఆర్ట్స్ టీచర్ నాగేశ్వర్‌రావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు నిర్వహించామని అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయాలు విద్యార్థులకు ఉన్నతమైన విద్యను, మేదో సత్యత్తిని అందిస్తున్నాయన్నారు. పోటీల విజేతలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల హెచ్ఎం జంగం శ్రీనివాస్, డ్రాయింగ్ మాస్టర్ చేపూరి గోపి, ఇంచార్జి మహేష్, ఉపాధ్యాయ బృందం, శ్రీనివాస్, పల్లవి, తిరుపతి, ముకుంద్, శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణవేణి హైస్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. చిన్నారులు వివిధ వేషధారణలతో సంక్రాంతి ముగ్గులు బోగి మంటలు గొబ్బెమ్మలు ఆటపాట కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా హరిదాసు తెలుగింటి ఆడపిల్లల వస్త్రాధరణ పల్లెటూరి జానపద నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతలు తెలుగువారి సాంప్రదాయలను ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లింగరావు, ప్రధానోపాధ్యాయులు శంబయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సెయింట్ మదర్ థెరిసాలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిస్సా పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. సంస్కృతి సాంప్రదాయలు ఉట్టిపడే విధంగా విద్యార్థులతో రంగోలి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భం గా పాఠశాల ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్ మాట్లా డుతూ విద్యార్థి దశ నుండి ప్రతి విద్యార్థి సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సంస్కృతిలో భాగంగా విద్యార్థులకు రంగవల్లుల పోటీలతో పాటు పతంగుల పోటీలను నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

– ప్రత్యేక పూజలు అందుకుంటున్న బండపల్లి వెంకటేశ్వర స్వామి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతా చార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం తిరుప్పావై ప్రవచనాలను వినిపిస్తున్నారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీకాంతచారి మాట్లాడుతూ ధనుర్మాసం ఉత్సవాలలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి రోజూ కుంకుమ పూజ కార్యక్రమాలను శ్రీ గోదా దేవి అమ్మవారికి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 13వ తేదీన శనివారం ఉదయం 10.35 నిమిషాలకు ఆలయంలో గోదా రంగ నాథుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరు కావాలని అన్నారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా భక్తులు గోవింద మాలలు ధరించారు. ధనుర్మాస ఉత్సవాలతో ఆలయంలో ప్రతి రోజూ పూజా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## వృద్ధురాలిపై అత్యాచారం చేసిన వ్యక్తి అరెస్ట్

చందుర్తి, ప్రభాతవార్త.




చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో ఈ నెల 9వ తేదీన 75 సంవత్సరాల వృద్ధురాలపై అత్యాచారం చేసిన కట్టలింగంపేట గ్రామానికి చెందిన ఆవునూరు తిరుపతి (37) సంవత్సరాల యువకుడిని గురువారం అరెస్ట్ చేశారు. చందుర్తి సిఐ కిరణ్ కుమార్ చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను వెల్లడించారు. తిరుపతి టిఎస్ 02 యుబి 1196 ఆటోలో లింగంపేట గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలిని భయపెట్టి బలవంతంగా తన ఆటోలో ఎక్కించుకొని లింగంపేట గ్రామ శివారులో బలవంతంగా అత్యాచారం చేశాడని అన్నారు. మర్రిగడ్డ శివారులో తిరుపతిని పట్టుకోవడం జరిగిందని, అత్యాచారానికి పాల్పడ్డ అతన్ని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## ఫొటో గ్రాఫర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల ఛాయ చిత్ర ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా రాపల్లి గంగాధర్ గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా తాటికొండ నరేష్, ఉపాధ్యక్షులుగా విజయ్, కోశాధికారిగా వంకాయల శ్రీకాంత్, ఉప కోశాధికారిగా బత్తుల ఉదయ్ కుమార్, సలహాదారులుగా కొడగంటి శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా తౌట్ సురేష్, అసినిపర్తి యేసుకుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాపల్లి గంగాధర్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## నక్సలైట్లమని బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాల రామన్నపల్లికి చెందిన వ్యక్తిని మాజీ నక్సలైట్లమని బెదిరించిన కేసులో ముగ్గురు వ్యక్తులపై గురువారం వేములవాడ సిఐ కరుణాకర్ కేసు నమోదు చేశారు. నాంపల్లి శివారులో గల భూమిని సగం రిజిస్ట్రేషన్ చేయాలని, లేకుంటే హతమారుస్తామని బాధితున్ని బెదిరిస్తూ ఏకంగా భూమిని ట్రాక్టర్‌తో చదును చేయించారు. బాధితుని ఫిర్యాదు మేరకు పట్టణ సిఐ ఆధ్వర్యంలో పోలీసులు మానుక కుంటయ్య, పాతెం మల్లేశం, బొల్గం మల్లేశం అనే వ్యక్తులను పట్టుకొని గురువారం రిమాండ్‌కు తరలించారు. రౌడీ షీటర్లు, మాజీ నక్సలైట్లమని సెటిల్మెంట్లు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని సిఐ కరుణాకర్ హెచ్చరించారు. అలాంటి వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే చట్టపరంగా శిక్షిస్తామని అన్నారు.

## సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. పాఠశాలలో గురువారం పాఠశాల కరస్పాండెంట్ చెన్నమనేని రాజేశ్వర రావు ఆధ్వర్యంలో పండుగ వేడుకలను జరిపారు. విద్యార్థులు హరిదాసు వేషాధారణ, సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలు, పాలు పొంగిచ్చే కార్యక్రమాలు నిర్వ హించారు. సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మమత, ఉపాధ్యా యులు తిరుపతి, శిరీష, సోనీ, శోభారాణి, మానస, నిత్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అధికారులతో ఎమ్మెల్యే భేటీ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ అధికారులతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం సాయంత్రం చైర్మన్ ఛాంబర్‌లో భేటీ అయ్యారు. దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎలాంటి ఏర్పాట్లు చేయబోతున్నారో అధికారులను అడిగారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకునే ముందు రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీలో భాగంగా వస్తుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఆది, సోమ, శుక్రవారాల్లో పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్‌తోపాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌ను సత్కరించిన మున్సిపల్ పాలక వర్గం

వేములవాడ, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గౌతమిని వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి కౌన్సెలర్లతో కలిసి పూల మొక్క అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ అభివృద్ధిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్లు నరాల శాఖ గోలి మోహన్, సెస్ మాజీ డైరెక్టర్ రామతీర్థపు రాజు పాల్గొన్నారు.



## ఘనంగా ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్తిపాక నాగరాజు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం బోగి మంటలు వేశారు. పిల్లలు వివిధ వేషాధారణలలో ఆలరించారు. అలాగే విద్యార్థులు గాలి పటలాలు ఎగర వేస్తూ కేరింతలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. అలాగే సనుగుల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి,సదానందం,శంకర్,హన్మండ్లు,శ్రీలత, కవిత,సుజాత తదితరులున్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు సంక్రాంతి పర్వదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినీలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు వివిధ రకాల ఆకృతులతో వేసి రంగ వల్లులు అందరినీ ఆకర్షించాయి. ముఖ్యంగా చిన్నారులు వేసి ముగ్గులు, ఒక అమ్మాయి బంధాలను గూర్చి తెలిపే సందేశాత్మక ముగ్గు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రక రకాల బొమ్మలతో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువును పిల్లలు ఆసక్తిగా వీక్షించారు. అనంతరం బాలురకు గాలి పటాల పోటీలు నిర్వహించారు. అందరూ ఆనందంతో కేరింతలు కొడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు హరిదాసు వేషాదారణలో రావడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పిల్లలు వేసి వివిధ ముగ్గులను, బొమ్మల కొలువను ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం కరస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవీ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది కష్టపడి పండించిన పంట ఇళ్లకి చేరే సమయమ, ధాన్యలక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి ముందు అందమైన రంగ వల్లులు దర్శనమిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, నవీన్,స్రవంతి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబురాలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ జడ్పిహెచ్ఎస్ బాల, బాలికల పాఠశాలలలో ముందస్తు సంక్రాంతి సంబురాలను ఘనంగా గురువారం నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు ముగ్గుల పోటీలను నిర్వ హించారు. విద్యార్థులకు గాలి పటాలు ఎగరవేయడంలో పోటీలను చేపట్టారు. అదేవిధంగా కౌన్ బనేగా జ్ఞానపతి అనే క్విజ్ పోటీని నిర్వ హించారు. విజేతలకు ప్రదానోపాధ్యాయులు ఎస్.రాధాకిషన్ రావు, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేష్మా సుల్తానా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపతి, రాజిరెడ్డి, కృష్ణమాచారి, ఆలిమోద్దిన్, రమేష్, పర్శరాం, బిక్షపతి, జోషి, హస్నోద్దీన్, మమత తదితరులున్నారు.

# సింగరేణి ఉద్యోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఉద్యోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సింగరేణి మైనింగ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ మాదాసి రామ్మూర్తి డిమాండ్ చేశారు. గురువారం ఓసిపి 3 గని ఆవరణలో జరిగిన సూపర్ వైజర్ మచ్చ రమేష్ సంపతా సభలో ఆయన మాట్లాడారు. ప్రకృతికి విరుద్ధంగా పని చేస్తూ సింగరేణి లాభాల బాటలో పయనించడానికి మైనింగ్ సూపర్ వైజర్లు, ఉద్యోగులు కీలకంగా పని చేస్తున్నారని, కాలు, ఎముక విరిగి సింగరేణి వైద్య శాలలో చికిత్స పొందుతున్న కార్మికుడు మరణించడం వైద్యుల నిర్లక్ష్యంగానే భావించాల్సి వస్తుందని అన్నారు. రమేష్ మరణంపై జ్యూడిషియల్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు, సూపర్ వైజర్లు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు రాచర్ల రమేష్, కె.శంకర్, కార్మిక నాయకులు దావు రమేష్, భీమిని సత్యనారాయణ, దొంగరి శ్రీనివాస్, బండ కృష్ణ, మోహన్ రావు, బొద్దుల



బాపు, సదన్న, సురేష్, రాజన్న, మాటేటి సమ్మయ్య, కరుణాకర్, అంజన్న తదితరులున్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని జిఎం ఛాంబర్‌లో ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ 2024 నూతన సంవత్సరపు సింగరేణి క్యాలెండర్‌ను గురువారం విడుదల చేసి, ఉద్యోగులకు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, సర్వే అధికారి భూక్యదేశాయి, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సినీతా, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఫారెస్ట్ మేనేజర్ అభిలాష్, ఎఓ సరిత తదితరులున్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరి బ్రిడ్జీ వద్ద గల సమ్మక్క సారలమ్మ గద్దెల జాతరకు ముస్తాబవుతున్నాయి. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల కోసం సింగరేణి, మున్సిపల్, పోలీసు అధికారులు గద్దెల వద్దకు వెళ్లి గురువారం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో రెండవ మేడారంగా పిలిచే గోదావరి నది తీరాన సమ్మక్క సారలమ్మ జాతరకు భారీ వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టేందుకు అన్ని రకాల చర్యలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గోదావరిఖని ఎసిపి తుల శ్రీనిస్, రామగుండం తహశీల్దార్‌కుమారస్వామి, రామగుండం కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్, టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్, కమిటీ సభ్యులు మోహన్‌రెడ్డి, ఎం.నగేష్, ఈశ్వర్, ఆశాలు, లక్ష్మినారాయణ, నారాయణ, రాజమల్లు తదితరులున్నారు.

## యువత వివేక నందా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

వేములవాడ, ప్రభాతవార్త.




నరేన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అగ్రహారంలోని శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు వివేక నంద జయంతి శుభాకాంక్షలు తెలిపారు. వివేక నంద స్వామి స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలని అన్నారు. వివేక నందుడు యువతకు తన ప్రసంగాల ద్వారా ఎంతో స్ఫూర్తి నింపారని అన్నారు. విద్యలో రాణించి భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు.

## కాంగ్రెస్ నాయకురాలు మనాలీ ఠాకూర్ జన్మదిన వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి, కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ జన్మదిన వేడుకలను మైనారిటీ సెల్ అధ్యక్షులు అఫ్సర్ ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్‌లు పాల్గొని మాట్లాడారు. నియోజక వర్గంలోట సేవా కార్యక్రమాలలో ముందుంటూ ప్రజల కోసం అహర్నిషలు శ్రమిస్తున్న మనాలీ ఠాకూర్ పుట్టిన రోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరిన్ని జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్‌చేసి పంచారు. కార్యక్రమంలో చాట్ల సదానందం, దుర్గాప్రసాద్, దామోదర్ రావు, మార్క రాజు, మెరుగు రాజేశం, తిరుపతి రెడ్డి, అవినాష్, సునీత, అనిత, రజిత, రాకేష్ కుమార్, వికాస్ రెడ్డి, ప్రశాంత్ తదితరులున్నారు.

## అమ్మపరివార్ ఆశ్రమంకు 25 కిలోల బియ్యం వితరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి, కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ జన్మదినం సందర్భంగా గోదావరిఖని విఠల్ నగర్‌లోని అమ్మ పరివార్ అనాథ పిల్లల ఆశ్రమంకు కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ అనుమ సత్యనారాయణ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యాన్ని, పిల్లలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు పంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు శంకర్, ఆడేపు రవి, ఒదెల రాజు, చొప్పరి మొగిలి, మాట రాజమౌళి, సిరిపురం మహేష్ తదితరులున్నారు.

## జడ్పీటిసి మంజూల ఔదార్యం

### - జడ్పీటిసి పుర్మాని మంజూల

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



గత పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంకుసాపూర్ గ్రామానికి చెందిన కోడి బాబు కుటుంబ సభ్యులను, రామన్నపల్లె గ్రామానికి చెందిన రాగుల నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, తంగళ్ళపల్లి జడ్పీటిసి పుర్మాని మంజూల లింగారెడ్డి ఇరు కుటుంబాలకు అందించిన 50 కేజీల బియ్యాన్ని మండల కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్పీటిసి ఔదార్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఆదపలో ఉండే పేద కుటుంబాలకు జడ్పీటిసి అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగ్గిళ్ల శ్రీకాంత్, ఆరెపల్లి బాలు, భరత్, నాగరాజు తదితరులున్నారు.

## విజయమ్మ జయంతి సందర్భంగా అన్నదానం


గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ సతీమణి స్వర్గీయ విజయమ్మ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది ద్వారా స్థానిక గౌతమీ నగర్ సాయి బాబా మందిరంలో అన్నదానం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవ చేయడం తమ బాధ్యతగా భావించాలని, సహాయ, సహకారాలు అందించాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.

## కెటిఆర్ సేన రాష్ట్ర కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ముస్తాబాద్, ప్రభాతవార్త.



హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కెటిఆర్ సేన రాష్ట్ర కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, మాజీ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండేటి కృష్ణ రాయలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, ప్రచార కార్యదర్శి మాదోజు వేణు, తెలంగాణలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, సోషల్ మీడియా ఇన్‌చార్జిలు షేక్ అక్రమ్, ఎండి.జహంగీర్, దాకూరి శ్రావణ్, నరేందర్ చారి, కుమార్, సంతోష్, వెంకటేష్, విజయ్, నాగరాజు, శివ, నరేష్, పవన్, నితిన్, శరత్, రవీందర్, జోగిందర్ సింగ్ తదితరులున్నారు.

# నేటి నుండి ప్రజలకు అందుబాటులోకి రానున్న ఎస్ఆర్ మల్టిఫెక్స్

## మంథని మకుటంలో వినోదాల కిరీటం

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గం కేంద్రంలోని ప్రజలకు వినోదాలను అందించటానికి గాను నేటి నుండి ఎస్ఆర్ మల్టిఫెక్స్ సినిమాస్ అందుబాటులోకి రానున్నది. మంథని మున్సిపల్ పరిదిలోని గంగాపురి గ్రామ శివారులో నిర్మించిన ఎస్ఆర్ మల్టిఫెక్ స్ సినిమాస్ ను నేడు శు క్రవారం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీదర్‌బాబు చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. మంథని ప్రాంత ప్రజలు గత కొన్ని సంవత్స రాల నుండి సినిమా థియేటర్ లేకపోవటంతో అనేక ఇబ్బందులకు గురయ్యారు. సినిమా చూడాలంటే గోదావరిఖని లేదా పెద్దపల్లికి వెళ్లాల్సి వచ్చింది. ప్రస్తుతం హైదారబాద్ తరహాలో మల్టిఫెక్స్‌ను మంథనిలో నిర్మించటంతో ఈ ప్రాంత ప్రజలకు సినిమా వినోదాన్ని మరింత చేరువ చేసింది. ఈ ఎన్ఆర్ సినిమాస్ మల్టిఫెక్స్‌లో రెండు థియేటర్లతో పాటు బ్రాంకెట్ హాల్ కూడ ఉండటంతో ఇది మరింత ఉపయోగ కరంగా మారనున న్నది. అత్యాధునిక వసతులతో నిర్మించిన ఈ మల్టిఫెక్స్‌లో ప్రేక్షకులకు కావలిసిన అన్ని సౌకర్యాలు కల్పించారు. కుటుంబ సమేతంగా చూసేందు ప్రత్యేకంగా బాక్స్ సౌకర్యం కల్పించారు.

**– అన్ని సౌకర్యాలతో మల్టిఫెక్స్‌ను నిర్మించాం**

– మల్టిఫెక్స్ యజమాని ముస్కుల సురేందర్‌రెడ్డి

మంథని పట్టణంలో నిర్మించిన ఎస్ఆర్ మల్టిఫెక్స్ సినిమాస్ ను అన్ని




హంగులతో సౌకర్యాలతో నిర్మించామని మల్లిఫెక్ స యజమాని కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి తెలిపారు. మంథనిలో ప్రజలకు వినోదం అందించాలనే మంత్రి శ్రీధర్‌బాబు సూచన మేరకు తాము తమ భాగస్వాములతో కలిసి ఇక్కడ మల్టిపెక్స్‌ను నిర్మించామని తెలిపారు. ప్రభుత్వం ద్వార అన్ని అనుమతులు తీసుకున్న తరువాత ప్రేక్షకులకోసం అన్ని సౌకర్యములతో ఇక్కడ మల్టిఫెక్స్‌ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు సలహాలు, సూచనల మేరకు నిర్మాణం జరిగిందన్నారు. నియోజకవర్గం ప్రజలు ఈ మల్టిఫెక్స్ సినిమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మంథని వార్త



## మానవత్వం చాటుకున్న శ్రీనుబాబు

మంథని - ప్రబాతవార్త



రా ష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు గురువారం కరీంనగర్ నుండి మంథనికి వస్తున్న సమయంలో కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరుగగా అక్కడికి చేరుకున్న శ్రీనుబాబు తనవాహనాన్ని దిగి గాయపడ్డ వారిని దగ్గరుండి అసుపత్రికి తరలించి వైద్యులతో మాట్లాడి త్వరిత గతిన చికిత్స అందించాలని సూచించారు. అక్కడికి చేరుకున్న పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఎక్లాస్‌పూర్ పాఠశాలకు వాటర్ ఫ్రిడ్జ్ బహుకరణ

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని ఎక్లాస్‌పూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉపయోగ పడేవిధంగా వాటర్ ఫ్రిడ్జ్‌తో పాటు విద్యార్థులకు సరిపడ బ్యాడ్జీలు, బెల్టును దాతలు గురువారం పంపిణీ చేశారు. ఎకా ్లస్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని శాస్రు ్లపల్లి గ్రామానికి చెందిన రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు నల్ల చంద్రయ్య వాటర్ ఫ్రిడ్జ్‌ను అ అందించగా మంథనికి చెందిన అవధానుల సీతారం విద్యార్థులకు సరిపడ బ్యాడ్జీలు బెల్టులను అందించారు. వీటిని ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాత అందిస్తున్న సహాకారానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా మరికొంత మందికూడ పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల నోడల్ అధికారి నలమాస హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ పాఠశాలకు అన్నివిధాలుగా మౌళిక వసతులు కలి ్పంచిబడి చక్కటి నిరా ్వహణ జరుగుతుందన్నారు. విద్యార్థులు అందరు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్‌ఎం బోనాల రవిందర్ అద్యక్షతవహించగా కాంప్లెక్సు హెచ్‌ఎం



డాక్టర్ సురేష్‌కుమార్, ఎంపిటిసి పెంద్రి చైతన్యప్రభాకర్‌రెడ్డి, ఉన న్నత పాఠశాలహెచ్‌ఎం జ్యోతి, నాగారం పాఠశాల హెచ్‌ఎం రాజశేఖర్, రూం టూ రెడి జిల్లాసెక్టర్ అధికారి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు ఒడ్నాల సహేందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లపల్లి పాఠశాలలో విద్యార్థులు ముందస్తు సంక్రాంతి వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని కాకర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుల విద్యార్థులకు బోగిపండ్లు పోశారు. గాలిపటాలతో సందడి చేశారు. అనంతరం విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. బోగిమంటలు వేసి ఆడిపాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోట లక్ష్మణ్ మాట్లాడుతూ బారతీ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని వాటి వారసత్వాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావుడా ్య రమేష్ నాయక్, ఎంఎస్‌సి చైర్మన్ మౌనిక, స్రవంతి, లలిత, లక్ష్మి, గీత, మనస్విని తదితరులు పాల్గొన్నారు.

## ప్రభావిత గ్రామాలకు పండ్ల మొక్కల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ఆవరణలో జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ఉచిత పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి పండ్ల మొక్కలను పంపిణీ చేసే వాహనాన్ని జెండా ఊపి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనికి సంబంధించి రేమేడియేషన్ మేషర్స్ కింద సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో పెంచికల్‌పేట, సింగిరెడ్డిపల్లి, చందనాపూర్, న్యూమారేడుపాక, అల్లూరు గ్రామాలకు మొదటి విడతగా 10వేల పండ్ల మొక్కలను జరిగిందని, రెండవ విడతగా మరో 10వేల పండ్ల మొక్కలను అందించడం జరుగుతుందని జిఎం తెలిపారు. కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, అల్లూరు కార్పొరేటర్ బాదె అంజలి దేవీ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, ఇజిఎం ఐఈ మురళీకృష్ణ, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ఫారెస్ట్ మెనేజర్ అభిలాష్, సర్వే అధికారి దేశాయి నాయక్, పర్సనల్ మెనేజర్ ఎస్.అనిల్ కుమార్, డివైపిఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.

## శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన శ్రీనుబాబు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంటును మంత్రి శ్రీదర్‌బాబు సోదరుడు యువనాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం కలి గ్గస్తాయని అదేవిదంగా యువత క్రీడలతో పాటు సేవారంగంలో ముందుండాలని ఆయన అన్నారు. ఈ టోర్నమెంటులో పాల్గొంటున్న క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్మమెంట్ నిర్వాహకులు పట్ట ణకాంగ్రెస్ అధ్యక్షుడు పోలు శివ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, కౌన్సిలర్ పెం ద్రు రమ సురేష్‌రెడ్డి, నిర్వాహకులు కెక్కెర్ల సందీప్, టి. రాజుతో పాటు పలువురు కా ంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ చెక్ అందజేసిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3లో ఇపి ఆపరేటర్‌గా పని చేస్తున్న ముదాం సత్యనారాయణ కుమారుడు రాహుల్ ఎంబిఎ ఐఐఎం ఇండోర్‌లో సీటు సాధించిన సందర్భంగా ఉన్నత చదువుల కోసం 10 రూపాయలు మంజూరు కాగా, ఫీజు రియంబర్స్‌మెంట్ మొదటి విడతగా 6లక్షల 70వేల రూపాయల చెక్‌ను గురువారం ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ జిఎం కార్యాలయంలోని తన ఛాంబర్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీ కృష్ణ ఉన్నారు.

# ఆర్వోబీ పనుల్లో నాణ్యత లోపం లేకుండా చూడాలి





**- నిర్ణీత వ్యవధిలో ఆర్వోబీ పనులను పూర్తి చేయాల్సిందే**
**- ప్రజలకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక రోడ్డు నిర్మించాలి**
**- ఎంపీ బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్, ప్రభాతవార్త:** రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబి) పనుల్లో నాణ్యత లోపాలు ఉన్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆర్ అండ్ బి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లిలో జరుగుతున్న ఆర్వోబీ పనులను ఆయన పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాక్షన్ ప్లాన్ నివేదిక ఎది, పనులెంతవరకు వచ్చాయి, నిర్ణీత గడువులోగా పనులు పూర్తవుతాయా? పనులు చేస్తున్న కాంట్రాక్టర్ ఎక్కడ? పనుల నాణ్యత గురించి ఆరా తీస్తూ అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ ప్రశ్నలకు అధికారుల వద్ద నుండి సరైన సమాధానాలు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్షన్ ప్లాన్ నివేదిక లేకుండా పనులు ఎలా కరెక్ట్‌గా జరుగుతాయని ఆర్ అండ్ బి అధికారులను నిలదీశారు. ఆర్వోబీ నిర్మాణంలో భూసేకరణ సమస్య ఎదురవుతోందని చెప్పిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు మొదలై కూడా 4 నెలలు దాటింది? ఎన్నడైనా ఈ సమస్య గురించి నాకు చెప్పారా? ఎందుకు చెప్పలేదు? పనులను పరిశీలించడానికి వస్తే ఈరోజు మీకు భూసేకరణ సమస్య గుర్తుకొచ్చింద అని అడిగారు. భూసేకరణ సమస్య సాకుతో పనులను సాగదీస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, నిర్ణీత వ్యవధిలోనే ఆర్వోబీ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిందేనని స్పష్టం చేశారు. రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనుల వల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కలిగేలా ఉండేలా తప్ప కొత్త సమస్యలు సృష్టించొద్దని కోరారు. ఏ సమస్య వచ్చిన అధికారులు తన దృష్టికి తీసుకురావాలని, రైల్వే శాఖ మంత్రి, దక్షిణ మధ్య రైల్వే జీఎంతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తీగలగుట్టపల్లిలో రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబీ) లేకపోవడం వల్ల ప్రజలు ఏళ్ల తరబడి ఇబ్బంది పడ్డారని తెలిపారు. ఆర్వోబీ నిర్మాణం విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ మాత్రం సహకరించలేదన్నారు. నిధుల మంజూరులోనూ జాప్యం చేసిందన్నారు. కేంద్రం నిధులు విడుదల చేసినా రాష్ట్రం వాటా ఇవ్వకుండా సంతాయించారనీ తెలిపారు. చివరకు సేతు బంధన్ పథకం కింద 100 శాతం నిధులను(రూ.154కోట్లు) కేంద్రమే9 మంజూరు చేసిందన్నారు. భూసేకరణ బాధ్యత మాత్రం రాష్ట్ర ప్రభుత్వానిదే, అయినా ఇపపటి వరకు భూసేకరణ చేయకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంగా పూర్తిగా సహకరించాలని కోరుతున్నారని తెలిపారు. పనులు జరుగుతున్న సమయంలో రోడ్డు కంకర తేలి, దుమ్ము, ధూళి వెలువడటం వల్ల ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించారు. దుమ్ము, ధూళి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు వాటర్ క్యూరింగ్ చేయాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ఏడాదిలోపు ఆర్వోబీ పనులను పూర్తి చేయాల్సిందేనని, పనులు సరిగా చేయకపోతే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోమ్మని అధికారులకు సూచించారు. ఈ పనులకు పూర్తి జవాబుదారీ అధికారులదేననే విషయాన్ని గుర్తుంచుకుని పని చేయాలన్నారు.



# సంప్రదాయ పద్ధతిలో మొక్కలను పెంచాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ప్రభాతవార్త:** నర్సరీలలో పెంచే మొక్కలను ఫర్టిలైజర్‌తో కాకుండా సంప్రదాయ పద్ధతిలో పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనిలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న నర్సరీని, మహాత్మానగర్‌లోని సంపద వనాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నర్సరీలలోని మొక్కల పెంపకాన్ని ఫెర్టిలైజర్‌లతో కాకుండా సంప్రదాయ పద్ధతిలో జీవామృతం వంటి వాటిని వాడాలని సూచించారు. అదేవిధంగా మొక్కలను ప్లాస్టిక్ బ్యాగులతో కాకుండా సీడ్ బాల్స్‌లా తయారు చేసి పంపిణీ చేయాలని తెలిపారు. అనంతరం నర్సరీలలోని మొక్కలను పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీలత, తహసిల్దార్ కనకయ్య, ఎంపీడీఓ రవీందర్, ఎంపిఓ కిరణ్ కుమార్, ఏపీఓ లలిత, ఈసి రాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మాతా శిశు సంరక్షణ కేంద్రంలో సమయపాలన పాటించాలి

**- ఉద్యోగులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని ఉద్యోగులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్ అన్నారు. గురువారం రోజున ఆయన మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల కేంద్రంపై ప్రజావాణిలో ఫిర్యాదులు రావడంతో అదనపు కలెక్టర్ సన్మానించారు. కేంద్రంలో అందిస్తున్న సేవలపై ఆయన సంబంధిత పర్యవేక్షకులు రాములు నాయక్, డాక్టర్ అరుణలను అడిగి వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఫిర్యాదు దారును కూడా పిలిపించి మాట్లాడారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాల డాక్టర్లతో కూడా మాట్లాడారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డులను సందర్శించారు.



వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# ఎఫ్‌సిఐ గోదాంలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ లక్ష్మికిరణ్

**- జనవరి 30లోపు సిఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందించాలి.. మిల్లర్లకు సూచన**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా పరిధిలో గత సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు చెందిన సిఎంఆర్ కింద తీసుకున్న వరిధాన్యాన్ని డిసెంబర్ 30లోపే మిల్లుల్లో మర ఆడించి బియ్యాన్ని నిబంధనలకు లోబడి ప్రభుత్వానికి అందించవల్సి ఉండగా, అనేక చోట్ల సకాలంలో అందించలేకపోయారు. దీనితో ప్రభుత్వం మిల్లర్లకు జనవరి 30లోపు మరోమారు గడువు పొడగించింది. మిల్లర్లు ఎసికెల ద్వారా లారీలలో పంపుతున్న బియ్యం స్థానిక ఎఫ్‌సిఐ గోదాంలలో సకాలంలో బియ్యాన్ని దింపుకోకపోవడంతో మిల్లర్లపై లారీల కిరాయి భారంగా పడుతున్నదని, జిల్లా వ్యాప్తంగా మిల్లర్లు మొరపెటుకోవడంతో గురువారం మొదటగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డివో రాజు, సివిల్ సిప్లై సిబ్బంది జమ్మికుంట ఎఫ్‌సిఐ గోదాంలలో దిగుమతులను పరిశీలించారు. లారీల ద్వారా వచ్చిన సిఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సిఐ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని, సకాలంలో బియ్యాన్ని దిగుమతులు చేసుకోవాలని అధికారులకు అడిషనల్ కలెక్టర్ సూచించారు. అనంతరం జమ్మికుంట పట్టణంలోని సప్తగరి రైస్ ఇండస్ట్రిస్, ఇల్లందకుంటలోని సీతరామ రైస్ మిల్లులలో సిఎంఆర్ కింద తీసుకున్న వరిధాన్యం నిల వ్రలను వారు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఎసికెలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ ఈ నెల 30లోపు మిల్లర్లు ఎలాంటి బకాయిలు లేకుండా ఎసికెలు పూర్తి చేయాలని మిల్లర్లను ఆధేశించారు. అడిషనల్ కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ రజిని, హుజురాబాద్ తహసిల్దార్ విజయ్, వసంత్‌కుమార్, సివిల్ సప్లై అధికారి వినోద్, ఆర్ఐ తిరుపతి, సంతోష్‌కుమార్, శేఖర్‌లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.





### 2024-25 విద్యా సంవత్సరానికి...

## మోడల్ స్కూల్ అడ్మిషన్స్‌కై ఆన్‌లైన్ ధరఖాస్తులు

**ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్ ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ అడ్మిషన్ల కోసం అ నెల 12వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు స్వీకరిస్తారని, 6వ తరగతిలో 100సీట్లు ఉండగా, 7నుండి 10వ తరగతి వరకు ఖాళీల ఆధారంగా సీట్లను భర్తీ చేస్తారని అన్నారు. ఏప్రిల్ 7వ తేదీన జరిగే మోడల్



స్కూల్ ప్రవేశ పరీక్షకు ప్రభుత్వ మోడల్ స్కూల్ సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. ధరఖాస్తు చేసే సమయంలో అవసరమైన పత్రాలను జతచేయాలని వారు కోరుతున్నారు.

## ఎడారిగా మారిన వీణవంక వాగు.. ఇబ్బందుల్లో ఆయకట్ట రైతులు

**వీణవంక, ప్రభాత వార్త:** వర్షకాలంలో కల్వల ప్రాజెక్టు కు గండిపడడంతో వీణవంక వాగు ఎడారిగా మారడంతో రబి పంట సాగు కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. వీణవంక మండల కేంద్రం సరిహద్దుల్లో గల శంకరపట్నం మండలం కల్వల గ్రామ శివారులో కలదు. దీని ద్వారా వీణవంక మండలంలోని మల్లన్న పల్లి, బ్రాహ్మణపల్లి, వీణవంక, రామకృష్ణపూర్, లస్మక్కపల్లి, పోతిరెడ్డిపల్లి, జమ్మికుంట మండలంలోని గోవిందా పూర్, విలాసాగర్ గ్రామాలలోని సుమారు 1500 ఎకరాల కు దిగువ మానేరు నుండి ఎస్ఆర్ఎస్‌పి కాల్వ ద్వారా వీణవంక వాగులోకి ప్రవహించడం ద్వారా పంటల సాగు జరుగుతుంది. గత వర్షకాలంలో కురిసిన భారీ వర్షాలకు కల్వల ప్రాజెక్టుకు గండి పడడంతో చుక్క నీరు లేకుండా పోయింది. అప్పుడు ఆ ప్రాంత ఎమ్మెల్యే రసమయి, ఎంపి వినోద్ లు ప్రాజెక్టును సందర్శించి మరమ్మత్తులకు నిధులు కేటాయించి, రబీ పంటకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నేటి వరకు కార్యరూరం దాల్చక పోవడంతో ప్రస్తుత రబీ పంటకు ప్రాజెక్టులోకి నీరు లేక పోవడంతో వీణవంక వాగులో



నీరు లేక పోవడంతో రైతులు బోర్లు, బావులు తోడుకుంటు నార్లు వేడుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి, పంటలకు సాగు నీరు అందించేందుకు ఎమ్మెల్యేలు, అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయకట్ట రైతులు కోరుతున్నారు. కాగా వీణవంక రైతులు గండి పూడ్చేందుకు తాత్కలిక మరమ్మత్తుల పనులు కొనసాగిస్తున్నారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా...? జరభద్రం....!

**పోలీస్ శాఖ వారి సూచనలు పాటించి దొంగతనాలు నియంత్రణకు జిల్లా ప్రజలు సహకరించాలి**

**అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి,పోలీసులకు సమాచారం ఇవ్వాలి**

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ దృష్ట్యా చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారు ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం అని రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేశామని ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకొని పోలీస్ వారికి సహకరించాలని సూచించారు. సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్‌నెంబర్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకొని ఊరెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. మెయిన్ డోర్‌కు తాళం వేసి వెళ్లేటప్పుడు ఆ యొక్క తాళం కనిపించకుండా డోర్ కర్టెన్స్ కట్టాలి. వీలైతే హోం అలారం సిస్టంను ఏర్పాటు చేసుకుంటే బాగుంటుంది. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్ర వాహనాలు,కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి. రోడ్లపై నిలుపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు. తమతో పాటే తీసుకెళ్లాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరు బయట వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్‌టెక్ వేయాలి. వాచ్‌మెన్ లేదా సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవడం మంచిది. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు ప్రక్కల వారికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి. అనుమానస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలి.



## సైబర్ నేరాల నియంత్రణ లక్ష్యంగా పనిచేయాలి

**అడిషనల్ డిజిపి షిక గోయల్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలని అడిషనల్ డిజిపి సికా గోయాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కమీషనర్లు,జిల్లాల ఎస్పీలతో సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సి న చర్యలు గురించి హైదరాబాద్ నుండి అడిషనల్ డిజిపి షిక గోయల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిజిపి మాట్లాడుతూ పెరిగిపోతున్న సాంకేతికతకు తగ్గట్లుగానే దేశవ్యాప్తంగా సైబర్‌నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించి ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఒకరిని సైబర్ వారియర్‌గా నియమించడం జరిగిందని,అదే విధంగా జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసి ఒక డిఎస్పీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న సైబర్‌నేరాల యొక్క ధర్యాప్తును పరిశీలించడం పెరుగుతుందని అన్నారు. సైబర్ నేరాలను అదపు చేయడంతో పాటు ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అవగాహన కల్పించడం,అన్నిస్థాయిల పోలీస్ అధికారులకు సైతం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సైబర్ క్రైమ్స్ పట్ల మరింత అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చాలా మంది ప్రజలు అవగాహన లోపం వల్ల సైబర్ క్రైమ్ బారిని పడుతున్నారని ముఖ్యంగా ఓటిపి ఫ్రాడ్స్ ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా ప్రజలను చైతన్య పరిచి 1930 కు కాల్స్ చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వివిధ జిల్లాలో వివిధ రాష్ట్రాల్లో సైబర్ నేరగాళ్లను అరెస్టుచేసిన సందర్భంలో వారిని పిటి వారెంట్‌పై తీసుకొచ్చి అరెస్ట్ చేయాలని సూచించారు. సైకాప్స్ వంటి నూతన సాంకేతికను ఉపయోగించి సైబర్ నేరస్తులను పట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీస్ కమీషనర్లు జిల్లాల ఎస్పీలు,ఇతర సీనియర్ పోలీస్ అధికారుల నుండి సైబర్ నేరాల నియంత్రణపై తీసుకోవాల్సి న చర్యలపై పలు సూచనలు చేయడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్,అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు,సైబర్ క్రైమ్ డిఎస్పీ సురేష్,ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.



## మినీ కవిత్వ సూర్యుడు అలిశెట్టి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మినీ కవిత్వంతో మెరుపులు మెరిపించి సమాజ చైతన్య కోసం కవిత్వం రాసిన అలిశెట్టి మినీ కవిత్వ సూర్యుడని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ ప్రశంసించారు. గురువారం రోజున స్థానిక జగిత్యాల శివసాయి రెసిడెన్సీ యందు కళాశ్రీ సాహితీ వేదిక అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 31వ జయంతి వర్థంతి వేడుకల్లో అలిశెట్టి పురస్కారాలను జంగం స్వయం ప్రభ,సిరిపురం వాణిశ్రీ,డాక్టర్ తిరునగరి శరత్‌చంద్ర,డాక్టర్ పగిడిపెల్లి సురేంధర్‌లకు ప్రధానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరై పురస్కారాలను ప్రధానం చేసి మాట్లాడుతూ అలిశెట్టి తెలుగు సాహితీలోకం మర్చిపోలేని కవిగా ఆయన అభివర్ణించారు. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంతసురేష్ మాట్లాడుతూ అక్షరాన్ని ఆయుధం చేసి తన కవిత్వాన్ని ప్రాణ వాయువుగా మార్చి నింపాలనే తపించడాన్ని అన్నారు. తెలంగాణ అలిశెట్టి కవి సమ్మేళనంలో అలిశెట్టి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలిశెట్టి తనయుడు సంగ్రాం,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,చెట్ల చంద్రశేఖర్,బుర్ర శ్యామల గౌడ్,లక్కరాజు,శ్రీలక్ష్మి,పసుల రవికుమార్,గుండేటి బేబిరాణి,సంకోజి రాధశివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వోపా కాలమాని ఆవిష్కరణ



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోషియేషన్ ఆద్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో జరిగిన విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశంలో భాగంగా వోపా మానకొండూర్ నియోజక వర్గ అద్యక్షులు చిలుముల వేంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి వోపా సంస్థ చేస్తున్న వివిద కార్యక్రమాలను వినియుఆగించుకోవాలని అద్యక్షులు వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ గౌరవ అద్యక్షులు,న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారీ,జిల్లా నాయకులు రావుల సత్యనారాయణ,గ్రామ సంఘం అద్యక్షులు పాలోజు నాగభూషణం,ప్రధానకార్యదర్శి శ్రీరామోజు శ్రీనివాసచారి,సభ్యులు వేములవాడ కనకాచారి,పెందోట అనంతచారి,సుగుర్తి బ్రహ్మాచారి,శ్రీరామోజు కమలాకర్,వేములవాడ శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై ఎండిని మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మేటి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి గురువారం సివిల్ సప్లై మేనేజింగ్ డైరెక్టర్ దేవేంద్ర సింగ్ చౌహన్ ఐపిఎస్ ను హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హుజురాబాద్ నియోజకవర్గంలో రైస్ మిల్ యజమానులు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి దాని రిసైకిలింగ్ చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని, అలాంటి మిల్లు యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని తుమ్మేటి సమ్మిరెడ్డి కోరారు. అదే విధంగా రానున్న రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు సవ్యంగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన మీడియాతో తెలిపారు.



## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబురాలు



**రుద్రంగి ప్రభాతవార్త:** రుద్రంగి మండల కేంద్రంలోని కేరళ హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబురాలు ఉపాధ్యాయులు గురువారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా విద్యార్థినిలు రంగురంగులతో ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలు పెట్టిఆటపాటలతో సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లతిక మాట్లాడుతూ తెలుగు ప్రజల ముఖ్యమైన పండుగలలో సంక్రాంతి పండగ ఒకటన్నారు. విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయాన్ని తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

**జగిత్యాల ఇంటర్మీడియట్ విద్య నోడల్ అధికారి బి.నారాయణ**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల కలెక్టర్ భవన సముదాయం లోని ఇంటర్మీడియట్ కార్యాలయం లో గురువారం రోజున జగిత్యాల జిల్లా గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ 711 రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జూనియర్ అధ్యాపకులతో కలిసి ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి బి.నారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి.నర్సయ్య,ప్రధాన కార్యదర్శి డా.పి.తిరుపతి,రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎన్.రాజేశం,రాష్ట్ర కార్యదర్శి ఎం.విజేంధర్‌రావు,తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతి హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీలో ఘనంగా ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ బియ్యల హరి చరణ్‌రావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంక్రాంతి అనగా నూతన సంక్రాంతి సూర్యుడు మకరరాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారు. అయితే ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు. సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారు. మొదటి రోజు భోగి, రెండవ రోజు, మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ, ఈ సందర్భంగా విద్యార్థులకు పండుగ, యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాలల్లో పల్లె వాతావరణాన్ని సృష్టించి రైతుల గొప్పదనం గురించి వివరించారు. విద్యార్థినిలు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు వేసిన హరిదాసు వేషాలు, వెంకటేశ్వర స్వామి మరియు గోదా దేవి వేషాలు ఆకట్టుకున్నాయి. గంగిరెద్దు, బసవన్న, వేషదారాలు వేసి నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థిని, విద్యార్థులు భోగి మంటల చుట్టూ చేసిన నృత్యాలు వీక్షకులను మంత్ర ముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యల హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు, అజిత, రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పిఆర్టీయు టిఎస్ జిల్లా డైరీ ఆవిష్కరించిన

# ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా పిఆర్టీయు టిఎస్ వారి 2024 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అమర్నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్ష తాకిడికి దెబ్బతిన్న గండి పూడ్చి మత్తడి పునరుద్దరణ

### చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి



**కొడిమ్యాల,ప్రభాతవార్త :** కొడిమ్యాల మండలం అప్పారావుపేట గ్రామానికి రైతులు గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి వినతిపత్రం ఇచ్చారు. గ్రామంలోని పురాతన మత్తడి అకాల వర్షాల వలన గండి పడటంతో వాగుపై ఆధారపడ్డ రైతులు మత్తడి లేని కారణంగా సాగుచేసే, అవకాశం లేక బీడుగా మారే అవకాశం ఉన్నది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గండి పూడ్చి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో బండ నరసింహారెడ్డి, రేకులపల్లి చంద్రారెడ్డి, కడారి మల్లేశం, రేకులపల్లి రవీందర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రగతి హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

**రామడుగు ప్రభాతవార్త :** మండలంలోని గోపాల్‌రావుపేట శ్రీ ప్రగతి హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్యతను నృత్య రూపకంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యాలు చిన్నారుల వేషధారణలు అక్క డున్న వారందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణ, ప్రిన్సిపాల్, ఆలె వెంకట్ నారాయణ, డైరెక్టర్లు ఉప్పుల శ్రీనివాస్, మునీందర్ రెడ్డి, భూమయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# విన్నర్స్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు

**రామడుగు ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని విన్నర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు సర్వపిండి, సకినాలు, వర్వన్నం, ఎగ్ బిర్యాని తదితర వంటకాలను తయారు చేసి తీసుకువచ్చారు. ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ పంజాల ప్రమీల జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ హజరై వంటలను టేస్ట్ చేశారు. సంస్కృతి సాంప్రదాయాలు తెలంగాణ వంటల విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పంజాల జగన్‌మోహన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గజ్జల నర్సయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల హ్యాండ్ బాల్ పోటీలు ప్రారంభం

**రామడుగు ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూనియర్ బాలికల హ్యాండ్‌బాల్ పోటీలను గురువారం స్థానిక సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీలలో పాల్గొనే బాలికలను పరిచయం చేసుకుని క్రీడల్లో మంచి ప్రతిభ చూపాలని వారు కోరారు. హ్యాండ్‌బాల్ పోటీలలో ప్రతిభ కనబర్చిన బాలికలు ఈనెల 15 నుండి 17 వరకు ఆసిఫాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు బసరవేని లక్ష్మణ్, ప్రభాకర్, వెంకటేష్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్, పిఇటి సుస్మిత, అమర్, సాయికృష్ణ, శివాజీ, సూర్యతేజ, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## నృసింహాలయానికి స్టీల్ హుండీల బహుకరణ



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రెండు స్టీల్ హుండీలను గురువారం బహుకరించారు. సుమారు రూ. 2 లక్షల విలువగల హుండీలను దేవాదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ అధికారులకు స్వామి వారి శేషవస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ నిజామాబాద్ రీజనల్ హెడ్ శంకర్ హెబ్రం, జగిత్యాల జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పొన్న వెంకటరెడ్డి, జగిత్యాల చీఫ్ మేనేజర్ సరళ్ గుప్తా, ధర్మపురి మేనేజర్ రవితేజ, దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నృసింహాలయ హుండీ ఆదాయం రూ.54.21 లక్షలు



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించగా రూ. 54,31,314 ఆదాయం సమకూరింది. అక్టోబర్ 6, 2023 నుండి జనవరి 11, 2024 వరకు 95 రోజులకు గాను ఇట్టి ఆదాయం సమకూరింది. అలాగే మిశ్రమ బంగారం 90 గ్రాములు, మిశ్రమ వెండి 6 కిలోల 200 గ్రాములు సమకూరాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు హుండీ ఆదాయాన్ని లెక్కించగా, ఇట్టి కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ చంద్రశేఖర్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, దేవస్థానం అధికారులు దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను ఉపయోగిస్తే చట్ట ప్రకారం చర్యలు

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగకు గాలి పటాలతో పాటు పక్షులను ఎగరనిద్దామని చైనా మంజాతో తలెత్తే అనర్థాలపై అందరికీ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. గాలి పటాలు ఎగరడం కోసం వినియోగించే గాంజా పూత పూసిన నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేదించడం జరిగిందని ఈ యొక్క చైనా మాంజాను నిల్వచేసిన రవాణా చేసిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ చైనా మాంజాను ఎవరైనా తయారుచేసిన లేదా అమ్మినా రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్‌లకు గాని డయల్ 100 గాని ఫోన్‌చేసి తెలపాలని సూచించారు.